Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 138 | హైదరాబాద్ | శుక్రవారం 10 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



# అంతా పొంగులూటీ

## నాదర్‌గుల్ సీలింగ్ భూముల కబ్జా వెనుక మంత్రి పొంగులేటి హస్తం

2016లో భూములు కాపాడింది మేమే

ప్రభుత్వ భూములైతే హైడ్రా ఎక్కడికి పోయింది?

మంత్రి పొంగులేటి వ్యాఖ్యలపై

మాజీ మంత్రి హరీశ్‌రావు కౌంటర్

**వనపర్తి, ఏప్రిల్ 09 (ప్రజాతీర్పు)**

నాదర్‌గుల్‌లోని 373 ఎకరాలు ప్రభుత్వ సీలింగ్ భూములేనని, వీటిని కబ్జా చేసి చుట్టూ ఫెన్సింగ్, బోర్డులు ఏర్పాటు చేస్తున్నారని, ఈ కబ్జాల వెనుక సాక్షాత్తూ రెవె న్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన కుటుంబ హస్తం ఉందని బయటపెట్టడంతోనే మంత్రి అబద్ధాలను మాట్లాడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. శిల్పా ఇన్‌ఫ్రా, రాఘవ ఎల్‌ఎల్‌పీల్లో మంత్రి పొంగులేటి కుమారుడు

- మిగతా 2వ పేజీలో



## తమిళనాడులో

రేవంత్ రెడ్డి రాజకీయ శైలిలో ప్రత్యర్థులను బీజేపీకి బీ-టీమ్‌గా చిత్రీకరించడంపైనే ప్రధానంగా దృష్టి సారిస్తారని అంటున్నారు. తమిళనాడులో స్టాలిన్‌పై అలాంటి విమర్శలుచేయలేరు. అన్నాడీఎంకే నేరుగా బీజేపీతో పొత్తులో ఉంది. గతంలో తెలంగాణలో బీఆర్ఎస్‌ను, కేరళలో ఎల్‌డిఎఫ్‌ను ఎలాగైతే బీజేపీ మిత్రపక్షాలుగా అభివర్ణించారో ఇక్కడ అలా విమర్శించడానికి అవకాశం లేదు.రేవంత్ రెడ్డి తన దూకుడుతో ప్రజలను ఆకర్షించే



అవకాశం ఉంది. తమిళనాడులోని విద్యావంతులు, యువతను ఆకట్టుకోవడానికి తెలంగాణలో తాము అమలు చేస్తున్న గ్యారెంటీలను రేవంత్ ఒక రోల్ మోడల్‌గా చూపే అవకాశం ఉంది.

# ట్రెండ్ సెట్ చేస్తారా?

## స్టార్ క్యాంపెనర్‌గా రేవంత్.. కేరళంలో అందరి దృష్టిని ఆకర్షించిన అనుముల

### తమిళనాడు రాజకీయాలు భిన్నం.. ఏం చేస్తారన్నదానిపై ఉత్కంఠ

**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

రేవంత్‌రెడ్డి.. తెలంగాణ రాజకీయాల్లో ట్రెండ్ సెట్టర్. పడిపోయిందనుకున్న కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడంలో ఆయన పాత్ర కీలకం.. సీనియర్లు ఎంత మంది ఉన్నా.. తన వాగ్ధాటితో.. అప్పటి ప్రభుత్వాధినేత కేసీఆర్‌పై తన మాటలతో నిప్పుల వర్షం కురిపించి.. ప్రజలు కాంగ్రెస్ వైపు చూసేలా చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆయన తన ధోరణిని మార్చుకోలేదు. అదే దూకుడుతో ముందుకు పోతున్నారు. తాజాగా కేరళం ఎన్నికల ప్రచారంలోనూ స్టార్ క్యాంపెనర్‌గా రేవంత్‌రెడ్డి ఓ కొత్త ట్రెండ్‌ను క్రియేట్ చేశారు. అక్కడ అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌కు రాష్ట్రంలోని పార్టీల విమర్శలను తిప్పికొట్టడంతో పాటు రేవంత్ చేసిన సవాళ్లను, ఆరోపణలను తిప్పికొట్టడం తలకు మించిన భారంగా మారింది. కట్ చేస్తే నిన్నటి వరకు కేరళంలో తన వాగ్ధాటితో అక్కడి మాజీ ముఖ్యమంత్రిపై విమర్శల వర్షం కురిపించిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు తమిళనాడులో ఎన్నికల ప్రచారానికి

- మిగతా 2వ పేజీలో



# టీఎంసీతో అభివృద్ధికి ఆటంకం

వామపక్షాలు, కాంగ్రెస్ ఒకే కోవకు చెందినవి

రాష్ట్రంలో నందిగ్రామ్ ఫలితాలే పునరావృతం

పశ్చిమ బెంగాల్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ

కోల్‌కతా, ఏప్రిల్ 9: టీఎంసీ ప్రభుత్వం అభివృద్ధికి ఆటంకం కల్పిస్తున్నదని, ప్రైవేటు సెక్టార్లలో స్థానికంగా ఉన్న సామాన్యులను ఉద్యోగాల నుంచి తొలగించి చొరబాటుదారులకు అవకాశం కల్పిస్తున్నదని ప్రధాని నరేంద్రమోదీ ఆరోపించారు. తృణమూల్ కాంగ్రెస్ మోసాలు,

- మిగతా 2వ పేజీలో



# జగిత్యాల మరో చరిత్ర కు శ్రీకారం

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 9.**

రాజకీయాల్లో పదవులు, ప్రాధాన్యతలు, గుంపులు మారుతూ ఉండటం సహజం. కానీ నిబద్ధత, నిజాయితీ, పార్టీ పట్ల అంకితభావం మాత్రం అరుదుగా కనిపించే లక్షణాలు. అలాంటి లక్షణాలతో కాంగ్రెస్ పార్టీలో ఎన్నో సంవత్సరాలు సేవలందించిన నాయకుడు జీవన్ రెడ్డి పార్టీ పట్ల ఉన్న గౌరవంతో, ఆలోచనలతో ఆయన ఎంతో కాలం కొనసాగినా, చివరకు గౌరవం లేకపోవడం వల్లే పార్టీకి రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చిందనేది అందరికీ తెలిసిందే. ఒక వ్యక్తి పార్టీని విడిచిపెడుతున్నప్పుడు కేవలం రాజకీయ నిర్ణయం మాత్రమే కాదు, అది భావోద్వేగంతో కూడిన నిర్ణయం కూడా అవుతుంది. జీవన్ రెడ్డి గారి రాజీనామా కూడా అలాంటిదే. పార్టీపై ప్రేమ, గౌరవం ఉన్నప్పటికీ, ఆ గౌరవాన్ని నిలబెట్టే నాయకత్వం, పరిస్థితులు లేకపోతే ఒక నాయకుడు ఎంత బాధపడతాడో ఆయన చర్య ద్వారా స్పష్టమైంది. "పార్టీపై గౌరవం ఉంటే సరిపోదు, ఆ పార్టీలో

- మిగతా 2వ పేజీలో



# 'గ్రీన్ ఆశా' వచ్చేసింది!

నవీ ముంబైకి సురక్షితంగా చేరకున్న ఎల్పీజీ నౌక

జేఎన్పీఏ పోర్టులో లంగర్ వేసిన ట్యాంకర్

హోర్ముజ్‌లో భారత నావికులకు

కేంద్రం కీలక అడ్వైజరీ జారీ

ముంబై, ఏప్రిల్ 9: పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలతో అత్యంత ఆంక్షలు కొనసాగుతున్న హోర్ముజ్ జలసంధిని భారతీ య జెండా కలిగిన 'గ్రీన్ ఆశా' ఎల్పీజీ నౌక కొన్ని రోజుల క్రితమే దాటి భారత్ వైపు కదిలింది. 15,400 టన్నుల లిక్విఫైడ్ పెట్రోలి యం

- మిగతా 2వ పేజీలో

# పొలాల్లోకి భూసార వలంటీర్లు

రైతుల కోసం మరో కార్యక్రమం

భూసార పరీక్షలు.. ఎరువుల వినియోగంపై శిక్షణ

సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో సరికొత్త వ్యవస్థ

**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**



తెలంగాణలో వ్యవసాయానికి ఊతం ఇచ్చేలా ప్రభుత్వం ముందడుగులు వేస్తోంది. ఇప్పటికే రైతుల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేస్తుండగా, వారి సాగు మరింత సులభం చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఓ సరికొత్త వ్యవస్థను తీసుకువస్తోంది. ప్రధానంగా భూసార పరీక్షలు, ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించటమే లక్ష్యంగా భూసార వాలంటీర్ల వ్యవస్థను తీసుకురానుంది. ఇందుకోసం 30 వేల మందిని ఎంపిక చేసి శిక్షణ ఇస్తుంది. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భూసారి వలంటీర్ల వ్యవస్థకు సంబంధించిన వివరాలను ఇటీవల మీడియాకు వెల్లడించారు. రైతులకు ఉపయోగపడేలా ప్రతి గ్రామానికి ముగ్గురు సాయిల్ వలంటీర్లను నియమిస్తారు. తాజాగా ఇక్రిశాట్ లో తొలి విడతగా వాలంటీర్లకు శిక్షణ(సాయిల్ హెల్త్ మేనేజ్మెంట్) ఇస్తున్నారు. ఇక్రిశాట్, తెలంగాణ వ్యవసాయ శాఖ ఈ వాలంటీర్లను నియమించనుంది. పైలెట్ ప్రాజెక్ట్ కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎంపికైన 120మంది వాలంటీర్లకు శిక్షణ అందించారు. భూసారం ఎలా కాపాడాలి? పంటకు అనుకూలంగా భూమిని ఎలా మార్చుకోవాలి? సేంద్రియ వ్యవసాయాన్ని పెంపొదించేందుకు ఎలాంటి పద్ధతులను పాటించాలి? వంటి అంశాలపై సలహాలు, సూచనలు ఇచ్చారు.

ఎంపికైన గ్రామాల్లో భూసార పరీక్షలు నిర్వహిస్తారు సేంద్రియ పద్ధతులపై

- మిగతా 2వ పేజీలో



# రోలెక్స్ వాచీల అక్రమ రవాణా

## రూ.18 కోట్ల విలువైన 30 గడియారాలు స్వాధీనం

**(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)**

హైదరాబాద్‌లో విలాసవంతమైన గడియారాల అక్రమ రవాణా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీ మొత్తంలో రోలెక్స్ వాచీలతో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ నుంచి ముంబైకి ఈ గడియారాలను రహస్యంగా తరలిస్తూ ఉండగా అధికారులు తనిఖీల్లో పట్టుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, నిందితుల వద్ద నుండి మొత్తం 30 రోలెక్స్ గడియారాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ గడియారాల విలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ. 18 కోట్లు ఉంటుందని

- మిగతా 2వ పేజీలో



# సాదాసీదాగా బీఆర్ఎస్ ప్లీనరీ!

గతంలో ఘనంగా నిర్వహణ.. ఈసారి ప్రతినిధుల సభతో సరి

కేవలం ఐదు వేల మందే.. హంగూ ఆర్భాటం లేకుండా..

అంతకు ముందే కొత్త కమిటీల ప్రకటన

**(సయ్యద్ ముజీబ్ అక్తర్, ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)**

బీఆరఎస్ ప్లీనరీ.. మొన్నటి వరకు బీఆరఎస్ ప్లీనరీ అంటే సంబురాలు అంబరాన్ని అంటుతాయి. భారీ సభ.. వంటకాలు.. సభా ప్రాంగణం..ఇలా వేటికవే ప్రత్యేకం. ఇటు మీడియాకు.. అటు పార్టీ శ్రేణులకు అదో జోష్. పార్టీ పుట్టిన పాతికేళ్లలో ప్రతీ ప్లీనరీకి ఒక చరిత్ర ఉంది. ఉద్యమ సమయంలో.. తర్వాత అధికారంలో ఉన్న పదేళ్లు పార్టీ ప్లీనరీని అధినేత కేసీఆర్ అలా ప్లాన్ చేసేవారు. కానీ, ఈసారి ప్లీనరీ రోజులు దగ్గర పడుతున్నా ఆ జోష్ కనిపించడం లేదు. జగిత్యాలలో ప్లీనరీ నిర్వహిస్తారని చెబుతున్నా.. ఇంత వరకు

- మిగతా 2వ పేజీలో

# రోలెక్స్ వాచీల అక్రమ రవాణా

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ వ్యవహారం గుట్టుగా చాలా కాలంగా సాగుతున్న దందాగా అనుమానిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న గడియారాలు నిజమైన రోలెక్స్ బ్రాండ్‌కు చెందినవా లేదా నకిలీ (పైరేటెడ్) గడియారాలా అనే అంశంపై పోలీసులు లోతుగా విచారణ చేపట్టారు. గడియారాల కొనుగోలు, సరఫరా, విక్రయాల వెనుక ఉన్న నెట్వర్క్‌ను కూడా అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ అక్రమ రవాణా వ్యవహారంలో మరికొందరు వ్యక్తులు కూడా పాల్గొన్న అవకాశాలు ఉన్నాయని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# పొలాల్లోకి భూసార వలంటీర్లు

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు అవగాహన కల్పిస్తారు. పంటల అవశేషాల(పంటల పూర్తి అయిన తర్వాత ఉండే) వినియోగం ప్రత్యేక పద్ధతులను వివరిస్తారు. ఎరువుల వినియోగంతో పాటు ఇతర అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తారు.రసాయన ఎరువుల తగ్గించటంతో పాటు సేంద్రియ ఎరువుల వాడకాన్ని ఎక్కువ చేసే దిశగా వీరి సేవలు ఉంటాయి.

**భూసారాన్ని పెంచే దిశగా ఈ వాలంటర్లీ రైతులకు అండగా ఉంటారు.**

గత కొంతకాలంగా తెలుగు రాష్ట్రాల్లో రసాయన ఎరువుల కొరత ఉంటోంది. ముఖ్యంగా యూరియా కోసం బారులు తీరుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. కానీ కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం యూరియా వాడకాన్ని తగ్గించాలని సూచిస్తున్నాయి. రసాయన ఎరువులను తగ్గించి... సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని ప్రకటనలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతోంది.

**పెరగనున్న పంటల నాణ్యత**

భూసార వలంటీర్ల వ్యవస్థ వల్ల తెలంగాణలో పంటల నాణ్యత పెరగనుంది. రైతులతో ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు చేయించి ఈ విడతలో ఏ పంట వేస్తే లాభదాయకమో తెలుసుకునే అవకాశం కల్పిస్తారు. అలాగే, రసాయిన ఎరువుల వాడకం పెంచే దిశగా భూసార వలంటీర్లు రైతులకు అవగాహన కల్పిస్తారు. దీంతో పంట నాణ్యత పెరగనుంది.

# అంతా పొంగులూటీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ భూముల కబ్జా వెనుక మంత్రి, ఆయన కుటుంబం హస్తం ఉందని స్పష్టం గా తేలిపోయిందని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా రాఘవ కన్‌స్ట్రక్షన్ గురించి సీఎం రేవంత్‌రెడ్డి చెప్పాడని మా అధికారు లు గుర్తు పట్టారని పెనాల్టీ వేశామని శాసనసభలో చెప్పాడని, మైనింగ్ మంత్రి సైతం చెప్పాడని వివరించారు. రెవెన్యూ, విద్యుత్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు రాఘవ క్రషర్‌కు నోటీసులు ఇచ్చారని చెప్పింది తప్పా అని నిలదీశారు. సచివాలయంలో బుధవారం మంత్రి పొం గులేటి మాట్లాడిన మాటలకు హరీశ్ రావు కౌంటరిచ్చారు. గురువారం వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, లక్ష్మా రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, అంజయ్యయాదవ్, రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, నాగం తిరుపతిరెడ్డిలతో కలిసి మాట్లాడారు. సరుకులేనప్పుడు తిట్ల రాగాన్ని అందుకున్నట్లు మంత్రి మాటలను చూస్తుంటే అర్థం అవుతుందని ఆరోపించారు. రాఘవ కన్‌స్ట్రక్షన్ సంస్థను కాపాడు కోవాలని, బయటపడాలనే తాపత్ర యం కనిపించిందన్నారు. తాను ఒక్కడే కాదు రాష్ట్రంలోని మరికొందరి కుంభకోణాలు బయటపెట్టె ప్రయత్నం కనిపించిందని, దీంతో ఆయన పొంగులేటి కాదు పొంగులూటి అని చెప్పకనే చెప్పాడని విమర్శించారు. రాఘవ క్రషర్ సంస్థపై అసెంబ్లీలో, బయట అధికారు లు ప్రశ్నిస్తే ఎందుకు సమాధానం చెప్పలేకపోయావని హరీశ్ రావు నిలదీశారు. 12 రోజుల తరువాత గుర్తుకొచ్చిందా? అని ప్రశ్నించారు. మైనింగ్ శాఖ నోటీసులిస్తే మీ అధికారి సంత కం పెట్టింది నిజం కాదా అని నిలదీశారు. 2016 బీఆర్ఎస్ హయాంలో ఈ భూముల ను నిషేధిత జాబితాలో పెట్టి కాపాడింది తామేనని, హైకోర్టు, డివిజన్ బెంచ్‌లకు కంపెనీలు పోతే కూడా ఈ భూములు సీలింగ్ భూ ములను అని తీర్పు వచ్చింది వాస్తవం కాదా? అని ఆయన గుర్తు చేశారు. ఏకేస్కేర్ లో మీ కుమారుడు భాగస్వామి కాదా? కోహినూర్, శిల్ప రోజుకొక బోర్డు ఎందుకు మారుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వ భూమిలో పేదలు ఇళ్ల నిర్మాణం చేపడితే రాత్రికి రాత్రే కూలగొట్టే మీ ప్రభుత్వం ఈ కబ్జాను ఎందుకు ఉపేక్షిస్తున్నారని, నాదర్‌గుల్ భూములు ప్రభుత్వ భూములైతే హైడ్రా ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. మైనింగ్‌పై సీఎం రేవంత్, అధికారులు, మంత్రి ఇలా భిన్నరకాల వాదనలు, వ్యాఖ్యలలో పూర్తిగా అసత్యం ఉందని వెంటనే అసెంబ్లీ సాక్షిగా మంత్రి పొంగులేటి ప్రజలకు క్షమాపణ చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# కాళేశ్వరానికి మరమ్మతులు

## మూడు బరాజ్‌లను త్వరగా వినియోగంలోకి తేవాలి

## ఏజెన్సీలన్నింటినీ అప్రమత్తం చేసి పనుల్లో వేగం పెంచాలి

## అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం

## సమీక్షలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 9 : తెలంగాణలో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు కాళేశ్వరంలోని మూడు బరాజ్‌లకు తక్షణమే మరమ్మతులు చేసి, వీలైనం త త్వరగా వినియోగంలోకి తీసుకురావాల ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు పనులను పూర్తి చేయాలన్నారు. వీలైనంత త్వరగా ఈ పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో గురువారం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించారు. మరమ్మతుల కోసం ప్రత్యేక కార్యాచరణను రూపొందించి, నిరంతరం పర్యవేక్షణ చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. దీనికి సంబంధించిన ఏజెన్సీలన్నింటినీ అప్రమత్తం చేసి పనుల్లో వేగం పెంచాలని ఆయన సూచించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్ఎస్) ఆధ్వర్యంలో జరుగుతున్న పరీక్షలు, నమూనాల సేకరణను వర్షాకాలం ప్రారంభానికి ముందే పూర్తిచేయాలని సీఎం స్పష్టం చేశారు. నీటిపారుదల శాఖ, సీడబ్ల్యూపీఆర్ఎస్, బ్యారేజీల నిర్మాణ సంస్థలు, డిజైన్ కన్సల్టేషన్స్‌తో టీమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పనిలో సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) సభ్యులు ఉండేలా చూడాలన్నారు. మేడిగడ్డలో కుంగిపోయిన పిల్లరే కాకుండా మొత్తం 1.6 కిలో మీటర్ల బ్యారేజ్‌ని అధ్యయనం చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా ఇంజనీర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మేడిగడ్డ దగ్గర 500 బోరు బావులు తొవ్వాల్సి ఉందని, ఇందుకోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందుకు కావాల్సిన యంత్రాలను సమకూర్చుకోవాలని సూచించారు. వీలైనంత త్వరగా ఈ పని పూర్తిచేయాలని ఆదేశించారు. మరమ్మతులకు సంబంధించి డిజైన్‌లు సిద్ధం చేయాలని సూచించారు. డిసెంబరు వరకు చేయాల్సిన పనులపైన పూర్తి షెడ్యూల్ సిద్ధం చేయాలన్నారు. పనులలో జాప్యం జరగడానికి వీలు లేదన్న సీఎం, నిధుల విషయంలో ఇబ్బంది కలుగనివ్వబోమని స్పష్టం చేశారు. మేడిగడ్డ వద్ద బేస్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. పనులు ప్రారంభం అయ్యాక తాను స్వయంగా వచ్చి పరిశీలిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమా వేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మకృష్ణారావు, ఇరిగేషన్ సెక్రటరీ శ్రీధర్, సీఎం కార్యదర్శి మానిక్‌రాజ్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా బీఆర్ఎస్ ప్లీనరీ!

(మొదటి పేజీ తరువాయి)


అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు. గతేడాది కూడా బీఆరఎస్ తన రజతోత్సవ సంబరాలను గ్రాండ్‌గా నిర్వహించింది బీఆరఎస్. ఈ సారి మాత్రం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్లీనరీని.. ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా నిర్వహించబోతున్నారట. సాదాసీదాగా ప్లీనరీ నిర్వహించాలని పార్టీ అధినేత కేసీఆర్ భావిస్తున్నట్లు సమాచారం. గతంలోలా బహిరంగ సభలా కాకుండా ప్రతినిధుల సభ పెట్టబోతున్నారట. జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలను ప్రకటించి..5 వేల మంది ప్రతినిధులతో ప్లీనరీని నిర్వహించనున్నారని సమాచారం.

**ఎన్నో ఎత్తుపల్లాలు..**

పుష్కర కాలం ఉద్యమం, పదేళ్ల అధికారం..ఇప్పుడు రెండేన్నరేళ్ల ప్రతిపక్షం. ఇలా 2001 ఏప్రిల్‌లో ఆవిర్భవించిన బీఆరఎస్..తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఎత్తు పల్లాలు చేసింది. ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షంగా నిలదొక్కుకుంటూ..రాబోయే ఎన్నికల్లో గెలిచి తీరాలని పట్టుదలతో ఉంది. ఈ క్రమంలోనే..బీఆరఎస్ ఆవిర్భావ దినోత్సవం సమీపిస్తోంది. గతేడాది ఏప్రిల్ 27న పార్టీ రజతోత్సవాలను వరంగల్‌లో పెద్ద స్థాయిలో నిర్వహించింది గులాబీ పార్టీ. అయితే, ఇప్పుడున్న పరిస్థితుల్లో హడావుడి లేకుండా..ఆవిర్భావ దినోత్సవం రోజు చిన్న ప్లీనరీ నిర్వహించాలని బీఆరఎస్ అధినేత కేసీఆర్ అనుకుంటున్నారట. బహిరంగ సభలా కాకుండా కేవలం ప్రతినిధుల సభగా ప్లీనరీని జరిపే ఆలోచనలో ఉన్నట్లు తెలంగాణ భవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నెల 25న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన రాజకీయ పార్టీని ప్రకటించబోతున్నారు. ఇప్పటికే బీఆరఎస్‌ను టార్గెట్ చేస్తూ వస్తున్న కవిత..పార్టీ ప్రకటన సందర్భంగా ఏం కామెంట్స్ చేయబోతోందన్న ఉత్కంఠ నెలకొంది. ఆమె ఏం మాట్లాడినా రెండు రోజుల తర్వాత జరిగే బీఆరఎస్ ప్లీనరీలో సమాధానం చెప్పాల్సి వస్తుందని గులాబీ పార్టీ నేతలు అనుకుంటున్నారట. ఇప్పటిలాగే మౌనంగా ఉంటే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని, అలాగని కవిత కామెంట్స్ పై స్పందించడం కూడా ఆ పార్టీకి అనవసర ప్రచారం అవుతుందనే భావనలో గులాబీ బాస్ ఉన్నారట. అందుకే పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని సాధాసీదాగా నిర్వహించాలని భావిస్తున్నారట బీఆరఎస్ నేతలు. పైగా గతేడాది రజతోత్సవాలను గ్రాండ్‌గా నిర్వహించామని.. ఎన్నికలకు ఏడాది ముందు మరోసారి పార్టీ ఆవిర్భావ వేడులకు పెద్ద ఎత్తున నిర్వహిస్తే సరిపోతుందనే భావనలో కూడా గులాబీ నేతలు ఉన్నారట. పార్టీ ఆవిర్భావ దినోత్సవంలోపే కొత్త కమిటీలను ప్రకటించాలని అధినేత కేసీఆర్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. మండల, నియోజకవర్గ స్థాయి కమిటీలను మినహాయించి జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలపై ఇప్పటికే కసరత్తు చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ ఆవిర్భావ దినోత్సవం కంటే వారం రోజుల ముందే జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలను ప్రకటించి..ఆయా కమిటీల్లోని ప్రతినిధులతోనే ప్లీనరీ నిర్వహించాలని భావిస్తున్నారట. దాదాపు 4 నుంచి 5 వేల మంది ప్రతినిధులతో బీఆరఎస్ ఆవిర్భావ దినోత్సవ ప్లీనరీని పెట్టాలని పార్టీ ముఖ్యనేతలకు అధినేత కేసీఆర్ సూచించినట్లు తెలుస్తోంది. అయితే పార్టీ ప్రతినిధుల సభగా నిర్వహించే ప్లీనరీని ఎక్కడ ఏర్పాటు చేయాలన్న దానిపై ఇంకా క్లారిటీ లేదని బీఆరఎస్ నేతలు చెబుతున్నారు.

# జగిత్యాల మరో చరిత్ర కు శ్రీకారం..

(మొదటి పేజీ తరువాయి)



గౌరవించే వ్యక్తులు కూడా ఉండాలి" అనే సత్యాన్ని ఈ సంఘటన బలంగా తెలియజేసింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో నిజాయితీతో పనిచేసే నాయకులకంటే కబ్జాలు, స్వార్థ ప్రయోజనాలు చూసుకునే వర్గాల ప్రభావం పెరిగిందనేది వాస్తవం. అలాంటి వాతావరణంలో నిక్కచ్చిగా మాట్లాడే, సూటిగా వ్యవహరించే జీవన్ రెడ్డి లాంటి నాయకుడు ఇమడలేకపోవడం ఆశ్చర్యకరం కాదు. మున్సిపల్ ఎన్నికల పరిస్థితుల్లో జీవన్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థులను నిలబెట్టి వారికోసం ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం ఆయన నాయకత్వానికి నిదర్శనం. గెలుపు, ఓటములు సహజమైనవే అయినా, పార్టీ కోసం పనిచేసే వారిని కాపాడాలి అనే సందేశం మాత్రం ప్రజల్లో బలంగా వెళ్లింది. జీవన్ రెడ్డి లాంటి నాయకులు పార్టీలోకి వస్తే పార్టీకి బలమైన పునాది అవుతారనే అనుకుంటున్నాను. అలాంటి వారిని ప్రోత్సహించడం, గౌరవించడం నిబద్ధత కలిగిన రాజకీయ పార్టీ బాధ్యత. అందుకే ఈరోజు రాష్ట్రం పై భాధ్యత గలిగిన నాయకుడిగా కేటిఆర్ వారిని ఆహ్వానించడానికి గురువారం జగిత్యాలలోనీ తన నివాసానికి వెళ్లారు. ఇప్పుడు జీవన్ రెడ్డి కొత్త దిశగా అడుగులు వేస్తున్న ఈ సమయంలో బీఆర్ఎస్ పార్టీలోకి అధికారిక చేరిక అనంతరం ఆయన తన అనుభవాలను ప్రజలతో పంచుకుంటూ రాష్ట్రం మొత్తం పర్యటిస్తే, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కలుగుతుంది. ఈ సమయంలో అత్యంత ముఖ్యం కూడా. ముఖ్యంగా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలను, ఒక నిస్వార్థ నాయకుడిగా కాంగ్రెస్ పార్టీలో ఆయన ఎదుర్కొన్న అనుభవాలను ప్రజలకు వివరించడం ద్వారా నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తెలంగాణ రాష్ట్రానికి ఎంత ద్రోహం చేస్తుందో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ స్పందిస్తూ పేదల, రైతుల కండ్లల్లో సంతోషం చూడ్డానికి కె సి ఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, జీవన్ రెడ్డి గారి అనుభవం, సలహాలు బి ఆర్ ఎస్ పార్టీకి ఎంతో అవసరమని, వారి రాక ఈ ప్రాంతానికి కొత్త ఊపును తెస్తుంది అని పార్టీ శాలువాను కప్పి పూల గుచ్చంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, డాక్టర్ కే. సంజాయ్ కుమార్, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యా సాగర్ రావు, జిల్లా తొలి జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్, మాజీ ఎమ్మెల్యే లు రవి శంకర్, రసమయి బాల కిషన్, వెంకటేశ్వర్ రావు, మహిపాల్ రెడ్డి భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'గ్రీన్ ఆశా' వచ్చేసింది!

(మొదటి పేజీ తరువాయి)



గ్యాస్ (ఎల్పీజీ)తో ఈ వస్తున్న ఈ నౌక గురువారం నవీ ముంబైలోని జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ అథారిటీ (జేఎన్పీఏ)కి సురక్షితంగా చేరుకుంది. జేఎన్పీఏలోని భారత్ పెట్రోలియం (బీపీసీఎల్), ఇండియన్ ఆయి ల్ (ఐఓసీఎల్) నిర్వహిస్తున్న లిక్విడ్ బెర్త్‌లో లంగరు వేసింది. పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం ప్రారంభమైన తర్వాత జేఎన్పీఏకు చేరుకున్న మొట్టమొదటి ఎల్పీజీ నౌక ఇదే కావడంతో దీనిని ఒక ముఖ్యమైన మై లురాయిగా అధికారులు పేర్కొన్నారు. ఈ నౌకలోని సిబ్బంది, కార్గో అంతా సురక్షితం గా ఉన్నట్లు జేఎన్పీఏ ఒక ప్రకటనలో తెలిపింది. ఇటీవల ఉద్రిక్తతలు మొదలైనప్పటి నుంచి హర్మూజ్ జలసంధిని దాటిన ఎనిమి దో భారత నౌక 'గ్రీన్ ఆశా'. క్లిష్టమైన భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లోనూ దేశానికి అవ సరమైన నిత్యావసర సరుకుల సరఫరాను నిరంతరాయంగా కొనసాగించే భారత స ముద్ర రవాణా సామర్థ్యానికి ఈ సంఘటన నిదర్శనమని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ నౌక రాకతో దేశీయ ఎల్పీజీ సరఫరా వ్యవస్థకు మరింత భరోసా లభించినట్లయింది. ఇరాన్, అమెరికా -ఇ జ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో హర్మూజ్ జలసంధి వద్ద చిక్కుకుపోయిన భారత నావికులకు కేంద్రం కీలక అడ్వైజరీ జారీ చేసింది. డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ ఒక ప్రకటనను వి డుదల చేసింది.



# ట్రెండ్ సెట్ చేస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లనున్నారు. కేరళం ప్రచారంలో జాతీయ మీడియా దృష్టిని సైతం తన వైపు తిప్పుకున్న రేవంత్ ఏకంగా ఎల్‌డీఎఫ్ అగ్రనేత, మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పందించాల్సిన పరిస్థితిని కల్పించారు. తమిళనాడు ఎన్నికల్లో స్టార్ క్యాంపెనర్‌గా వెళ్లనున్న రేవంత్‌రెడ్డి అక్కడా ఇదే మార్క్‌ను క్రియేట్ చేయగలరా? కేరళంలో చేసినట్లు ఇప్పటి వరకు అధికారంలో ఉన్న స్టాలిన్ టార్గెట్‌గా విమర్శలు చేయగలరా? ఎన్నికల ప్రచారంలో రేవంత్ ట్రెండ్ సెట్టర్‌గా నిలవగలడా అన్నది చర్చనీయాంశంగా మారింది.

**కేరళం కంటే భిన్నం..**

తమిళనాడు రాజకీయ ముఖచిత్రం కేరళ కంటే భిన్నమైనది. అక్కడ డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కాంగ్రెస్ పార్టీకి మిత్రుడు. కూటమిలో కాంగ్రెస్ భాగం. కాబట్టి, కేరళలో ఎల్‌డిఎఫ్‌పై చేసినట్లుగా ఇక్కడ అధికార పక్షంపై విమర్శలు చేసే అవకాశం లేదు. రేవంత్ రెడ్డి రాజకీయ శైలిలో ప్రత్యర్థులను బీజేపీకి బీ-టీమ్‌గా చిత్రీకరించడంపైనే ప్రధానంగా దృష్టి సారిస్తారని అంటున్నారు. తమిళనాడులో స్టాలిన్‌పై అలాంటి విమర్శలుచేయలేరు. అన్నాడీఎంకే నేరుగా బీజేపీతో పొత్తులో ఉంది. గతంలో తెలంగాణలో బీఆర్ఎస్‌ను, కేరళలో ఎల్‌డిఎఫ్‌ను ఎలాగైతే బీజేపీ మిత్రపక్షాలుగా అభివర్ణించారో ఇక్కడ అలా విమర్శించడానికి అవకాశం లేదు. ఇక నటుడు విజయ్ రాజకీయ అరంగేట్రం చేసి తమిళగ వెట్రి కళగం పార్టీని స్థాపించడం ఈ ఎన్నికల్లో ఒక కీలక మలుపు. విజయ్ గతంలో కేసీఆర్‌తో సమావేశమై రాజకీయ సలహాలు తీసుకున్నారనే అంశాన్ని రేవంత్ తన ప్రచారంలో ప్రస్తావించే అవకాశం ఉంది. కేసీఆర్ అపజయాలను, ఆయన పాలనలోని లోపాలను ఉదాహరణగా చూపుతూ.. కేసీఆర్ శిష్యరికం చేస్తున్న విజయ్ తమిళనాడుకు ఏం చేయగలరనే ప్రశ్నలను ఆయన సంధించవచ్చు. విజయ్‌కు ఉన్న అపారమైన ఫ్యాన్ ఫాలోయింగ్‌ను దృష్టిలో ఉంచుకుని, కేరళలో చేసినంత ఘాటుగా కాకుండా, కొంత దౌత్యపరమైన విమర్శలకే పరిమితమయ్యే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి తన దూకుడుతో ప్రజలను ఆకర్షించే అవకాశం ఉంది. తమిళనాడులోని విద్యావంతులు, యువతను ఆకట్టుకోవడానికి తెలంగాణలో తాము అమలు చేస్తున్న గ్యారెంటీలను రేవంత్ ఒక రోల్ మోడల్‌గా చూపే అవకాశం ఉంది.

# టీఎంసీతో అభివృద్ధికి ఆటంకం

(మొదటి పేజీ తరువాయి)

పాపాలు అంతా కాదని, వందేళ్లు గడిచినా తొలగిపోవని ప్రధాని ఆగ్రహం వ్యక్తంచేశారు. వామపక్షాలు, కాం గ్రెస్ పార్టీలను కూడా బెంగాల్ విశ్వసించిందని ఈ పార్టీలన్నీ ఒకే కోవకు చెందినవని విమర్శించారు. ఇక్కడి ప్రజల కలలను, ఆకాంక్షలను అణచివేశాయన్నారు. అసన్‌సోల్, బీర్‌భూమి, హల్దియాలో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని టీఎంసీని లక్ష్యం గా చేసుకున్నారు. ఐదేళ్ల క్రితం నందిగ్రామ్‌లో ఫలితమే పశ్చిమ బెంగాల్ అంతటా పునరావృతం కాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ అమలు చేస్తామ చెప్పారు. శరణార్థులకు రాజ్యాంగబద్ధంగా ప్రత్యేక హక్కుల ను కల్పిస్తామని, చొరబాటుదారులను దేశం నుంచి తరిమికొడతామన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే 7వ వేతన కమిషన్ అమల్లోకి తీసుకొస్తామని ప్రధాని నరేంద్రమోదీ ప్రజలకు హామీ ఇచ్చారు.

# లీడింగ్ లీడర్ కావలెను!

## ఉమ్మడి జిల్లా కాంగ్రెస్‌లో నేతల మధ్య కొరవడిన సమన్వయం

## జిల్లాలో ఎవరికి వారే.. నాయకులు తీరు

## పట్టించుకోని పార్టీ అధిష్టానం

రాజకీయ భవిష్యత్తుపై ద్వీతీయ శ్రేణి నాయకుల ఆందోళన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారులకు వచ్చి రెండున్నర ఏళ్ళు పూర్తి అవుతున్న ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో చేసే లీడర్ కరువయ్యారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో నేతల మధ్య సమన్వయం కొరవడి పార్టీకి నష్టం జరుగుతుంది. ఉమ్మడి జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు గ్రూపులుగా విడిపోయి ఎవరికి వారే యమునా తీరే.. అనే చందంగా మారింది. దీంతో పార్టీ కార్యకర్తలకు నేతలకు కష్టమొస్తే ఎవరికీ చెప్పుకోవాలో.. ఎవరి ద్వారా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలో అర్థం కాక సతమతమవుతున్నారు. గ్రూపుల మధ్య ఉన్న క్రింది స్థాయి లీడర్లు ఒక గ్రూపుకు చెప్తే మరో గ్రూపు వారు తమను టార్గెట్ చేస్తున్నారని సీనియర్ కార్యకర్తలు అధిష్టానం ముందు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. పార్టీలో గుర్తింపు దక్కుతుందని ఆశపడ్డ కాంగ్రెస్ లీడర్లకు నేడు నిరాశ మిగులుతుంది. దీంతో తమ రాజకీయ భవిష్యత్తుపై వారు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయం ఉమ్మడి జిల్లా నేతలకు తెలియందేం కాదు. దేశ రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పుతూ ఉమ్మడి జిల్లాలను శాసించిన నేతలకు సైతం కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం దక్కకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని ఆ పార్టీ నేతలే చెప్తున్నారు.

నిర్మల్, ఏప్రిల్ 9 (విజయక్రాంతి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు పార్లమెంటు, 10 అసెంబ్లీ స్థానాలు ఉండగా బీజేపీకి నాలుగు, బీఆర్ఎస్‌కు రెండు, కాంగ్రెస్ 4 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. తూర్పు జిల్లాలో కాంగ్రెస్ బలంగా ఉంటే, పశ్చిమ జిల్లాలో బిజెపి బలం గా ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు ముఖ్య నేతలు ప్రాధాన్యతను పెంచవలసిన పార్టీ అధిష్టానం ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆశించిన స్థాయి లో దృష్టి సారించకపోతే పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని విశ్లేషకులు చెప్తున్నారు. ఉమ్మడి జిల్లాను సమన్వయం చేసే బాధ్య త ఎవరికి లేకపోవడంతో ఇప్పుడు ఆ లీడర్ ఎవరని అందరూ ప్రశ్నిస్తున్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్లో సమన్వయం దెబ్బతినడం కొన్ని మున్సిపాలిటీలు కాంగ్రెస్ పార్టీకి దక్కకుండా పోయాయన్న విమర్శలు వస్తున్నాయి. జిల్లా ఇన్చార్జ్ మంత్రిగా గతంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి, సీతక్కత తర్వాత టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రిగా కొనసాగిస్తున్నారు. తూర్పు జిల్లా నుంచి చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం ఉన్న ప్పటికీ ఆయన ఒక జిల్లాకు మాత్రమే పరిమితమవుతున్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చైర్మన్‌గా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును పార్టీ నియమించినప్పటికీ ఆయన మంచిర్యాల జిల్లాకు మాత్రమే పరిమితమవుతున్నారు.

గిరిజన కోపరేటివ్ చైర్మన్ రాష్ట్ర చైర్మన్ కూడా ఆ ప్రాంతానికి పరిమితమయ్యారు. ఇక పశ్చిమ జిల్లాకు వస్తే నిర్మల్ ,ఆదిలాబాద్, బోథ్, ఖానాపూర్, ముధోల్, అసెం బ్లీ స్థానాలు ఉండగా ఎంపీ సీటు బిజెపి ప్రాథమికవేస్తునగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఏకైక ఎమ్మెల్యే వెడ్మ బుజ్జి పటేల్ వ్యవరిస్తున్నారు. పశ్చిమ జిల్లాలోని ఆదిలాబాద్, బోథ్, నిర్మల్ ముధోల్‌లో కాంగ్రెస్ పార్టీలో పాత కొత్త నేతల మధ్య సమన్వయం కొరబడింది. పాత కొత్త నేతలు ఒకటే పార్టీలో ఉన్న పార్టీ కార్యక్రమాలను వేరువేరుగా నిర్వహిస్తున్నారు. నాలుగు జిల్లాలకు నలుగురిని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ప్రకటించి జంబో జట్టు జిల్లా కార్యవర్గం ప్రకటించి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించారు.



# అంబేద్కర్ జయంతి సందర్భంగా భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 9 (ప్రజా తీర్పు):**

ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి పార్లమెంట్ కేంద్రం పరిధిలోని హనుమకొండ కేడీసీ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సభకు సంబంధించిన గోడపత్రాలను పెద్దపల్లి జిల్లా బహుజన సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్లా రాజనరసయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జోన్ ఇంచార్జి వరికిల్ల మల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని మూడు నియోజకవర్గాల నుంచి నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు భారీ సంఖ్యలో సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నార్ల గోపాల్ యాదవ్, సీనియర్ నాయకులు పెగ నరేష్, కాదాసి రవీందర్, మంథని నియోజకవర్గ ఇంచార్జి జనగామ రవికుమార్, పెద్దపల్లి నియోజకవర్గ కోశాధికారి మల్లారపు రవీందర్, రామగుండం నియోజకవర్గ ఇంచార్జి జింక ఉదయ్, అధ్యక్షులు జనగామ లింగయ్య, ఎల్ల స్వామి, కార్పొరేషన్ అధ్యక్షుడు బివిఎఫ్ విష్ణు, నాయకులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు. బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నట్లు నాయకులు వెల్లడించారు.

# రామారావుపేట గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్

**(వి.వెంకటేష్,ప్రజా తీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 9**



ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జైపూర్ సిఐ నవీన్ ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం రామా రావుపేట గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జైపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గ్రామ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, వారితో మాట్లాడి ప్రజలకు భద్రతా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ ఆస్తి సంబంధిత నేరాలు, రోడ్డు ప్రమాదాలు మరియు సైబర్ మోసాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా అపరిచితులపై అప్రమత్తంగా ఉండడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం, ఆన్‌లైన్ లావాదేవీలలో జాగ్రత్తలు తీసుకోవడం వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించగా, సరైన పత్రాలు లేని 66 ద్విచక్రాల వాహనాలు మరియు 3 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా చట్టబద్ధమైన పత్రాలు కలిగి ఉండాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, పోలీసులకు సహకరించి సమాజంలో శాంతి భద్రతలను కాపాడాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# మా మత్స్య కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

- రేపాక మత్స్యకారులు

**(వెగ్గలం రాధాకిషన్, ప్రజాతీర్పు ఇల్లంతకుంట) ఏప్రిల్ 9**

రేపాక గ్రామంలో మత్స్య కార్మికులము 62మంది కుటుంబాలు ఉండగా మత్స్య పారిశ్రామిక సంఘం ద్వారా మాకు ఎలాంటి ఉపాధి రావడం లేదని ప్రభుత్వం అన్ని విధాలుగా చెరువు లో వేసేందుకు ఇచ్చిన కుడా అవి మాకు సరిపోక మాకు ఇబ్బందిగా ఉంటుంది అని దాంట్లో భాగంగా నే మా 62 కుటుంబాలకు గాను ఈరోజు రేపాక గ్రామంలోని ఎన్నాకుంట చెరువులో చేపలు ఈరోజు మా కులములోని 25మంది మత్స్య కార్మికులు చేపలు పట్టిన కూడా 200మాత్రం రావడం జరుగుతుంది కానీ రోజువారి కూలి కూడా రావడం లేదని అందుకని మా మాత్య కార్మికులకు ప్రభుత్వం ద్వారా మమ్మల్ని ఆదుకోవాలని కోరుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో రేపాక గ్రామ మత్స్య శాఖ సంఘం అధ్యక్షులు పిట్టల నర్సయ్య. ఉపాధ్యక్షుడు. కథ వేణుగోపాల్. కార్యదర్శి పండుగ మల్లేశం. సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పూలే జయంతి వేడుకలకు హరి అశోక్ కుమార్ కు ఆహ్వానం

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 9**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిభాపూలే జయంతి వేడుకలకు జగిత్యాల జిల్లాకు చెందిన టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కు ఆహ్వానం పంపారు. ఏప్రిల్ 11న నెక్లెస్ రోడ్డులో 16 అడుగుల పూలే దంపతుల కాంస్య విగ్రహాలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని ఆ ఆహ్వాన పత్రిక లో పేర్కొన్నట్లు హరి అశోక్ కుమార్ తెలిపారు.

# ప్రజలు ఎయిడ్స్ మహమ్మారి పట్ల అవగాహన కలిగి ఉండాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి సుజాత ...

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 9**



సెకండ్ ఫేజ్ 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జరిగే ఆరోగ్య వారోత్సవాల నేపథ్యంలో గురువారం ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగించడానికి వాకతాన్ (రెడ్ రన్) ఎయిడ్స్ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి సుజాత ప్రారంభించారు. ఈ ర్యాలీ కలెక్టర్ కార్యలయం నుండి రాజీవ్ బైపాస్ వరకు సాగింది. ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ ఎం జి కృష్ణమూర్తి గవర్నమెంట్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో వైద్య సిబ్బంది,నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు మెడికల్ కళాశాల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఎయిడ్స్ వ్యాధి లక్షణాల గురించి, వ్యాపించే విధానం గురించి, వ్యాధి తీవ్రత గురించి అవగాహన కలిగి ఉండాలని, ప్లేకార్డ్లు చేత పట్టుకొని, నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. కళాజాత బృందాలు ఎయిడ్స్ వ్యాధి పట్ల పాటలు పాడుతూ ప్రజలను చైతన్య పరిచారు. అనంతరం మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ట్రాన్స్ జెండర్ లకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 27 మందికి వైద్య సేవలు అందించి రక్త పరీక్షలు చేశారు. ఎయిడ్స్ వాకతన్ (రెడ్ రన్) కార్యక్రమశీలో భాగంగా జిల్లా కేంద్ర కారాగారంలో ఉన్న 33 మంది ఖైదీలకు ఎయిడ్స్ కు సంబంధించిన సిఫిలిస్ గనేరియా రక్త పరీక్షలతో పాటు టీబీ స్క్రీనింగ్, కంటి పరీక్షలు,దంత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, గవర్నమెంట్ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ కృష్ణమూర్తి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీల్ కుమార్, జిల్లా ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్,ఉప వైద్యాధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి వైద్య అధికారులు డాక్టర్ సంతోష్,డీపీవో రవీందర్,వైద్య సిబ్బంది, ఆంటీ రెట్రో వైరల్ కేంద్ర సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



# జాతీయ స్థాయి లో వేములవాడ టీచర్ కు గుర్తింపు

- భారతీ ఎయిర్‌టెల్ ఫౌండేషన్ (టి ఎల్ ఎం) పోటీల్లో కె. రాధికకు 2వ స్థానం
- పరమాణు నిర్మాణం- నమూనాకు దక్కిన అరుదైన గౌరవం
- పాఠశాలలో ఘనంగా సత్కరించిన ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది

**(కవ్వాల సురేందర్, ప్రజా తీర్పు, వేములవాడ) ఏప్రిల్ 9**

వేములవాడ పట్టణం లోని స్థానిక (పీఎం శ్రీ. జెడ్. పి. ఎచ్. ఎస్ ) బాలికల. ఉన్నత పాఠశాల లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు కె. రాధిక కు జాతీయ స్థాయిలో సత్తా చాటారు. భారతీ ఎయిర్‌టెల్ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా నిర్వహించిన ఉపాధ్యాయుల ( టి. ఎల్. ఏం ) బోధనా సామగ్రి. తయారీ పోటీల్లో ఆమె రూపొందించిన (పరమాణు నిర్మాణం) నమూనాకు ద్వితీయ బహుమతి లభించింది. క్లిష్టమైన సైన్స్ అంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించడంలో ఆమె చూపిన సృజనాత్మకతకు ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. బన్నాజి నేతృత్వంలో రాధిక టీచర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. రాధిక కృషిని చూసి విద్యార్థులు స్ఫూర్తి పొందాలని ప్రధానోపాధ్యాయులు ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు జాతీయ స్థాయిలో ఇటువంటి గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. ఈ ఘనవిజయం సాధించిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, రాధిక సాధించిన ఈ విజయం మన పాఠశాలకే కాకుండా జిల్లాకే గర్వకారణం. ఉపాధ్యాయులు తమ సృజనాత్మకతతో బోధనను సులభతరం చేస్తే విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఈ విజయం విద్యార్థులకు మరియు తోటి ఉపాధ్యాయులకు గొప్ప స్ఫూర్తినిస్తుంది" అని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. కృష్ణ, వి. బాలరాజు, పి. సత్యనారాయణ, ఏ. సరళ, టి. సరిత, టి. బాబు రాజు, జె. రవీంద్రరావు, ఎన్. స్వాతి, సిహెచ్. అరుంధతి. కె. సుచరిత. పి. వనిత. పి. సవిత. జి. వనిత. ఏ. సునీత. మరియు సిబ్బంది తదితరులు పాల్గొని రాధిక కు అభినందనలు తెలియజేశారు.

# విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలి

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 9.**




ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి గ్రామం లోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాడల్ స్కూల్ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. గురువారం రోజున వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ తెలంగాణ మోడల్ స్కూల్ చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని కలెక్టర్ ఆరా తీశారు. అదే విధంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని, సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు. వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ప్రగతి సాధించే విధంగా విద్యా బోధనకు కృషి చేయాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ, మరియు పరిసరాల పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు.. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాల తరగతి గదులలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించి, శానిటేషన్ చేయించాలని సూచించారు. పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతలను, కిచెన్ షేడ్ లను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన తప్పకుండా పాటించాలని చెప్పడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, డిఆర్డిఓ పీడీ రఘువరన్, ఎమ్మార్వో , ఎంపిడిఓ, గ్రామ సర్పంచులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.


# సూరి పెల్లి దేవుని తండా మంచం బాబా ఆగడాలను అరికట్టేది ఎవరు

- పలుమార్లు కేసులు పెట్టి జైలుకు పంపిన మారని మంచం బాబా ఆగడాలు.

**చెన్నారావుపేట, ఏప్రిల్ 9 (ప్రజాతీర్పు)**







మూఢనమ్మకాలతో కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తున్న వైనం! జన విజ్ఞాన వేదిక మరియు పోలీసులు స్పందించి బాబా చేసే అకృత్యాల కు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అంటున్న ప్రజలు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామ పరిధిలోని జీడిగడ్డ తండా లో మంచం బాబాగా చలామణి అవుతూ మూఢనమ్మకాలతో దేవుని పేరు చెప్పి మంత్రాలు తంత్రాలు అంటూ కుటుంబాలకు కుటుంబాలను విడదీసి వారి వద్ద నుండి అందిన వరకు డబ్బులు దోచుకుంటున్న డనే నెపంతో పలుమార్లు పోలీసులు కేసులు పెట్టి జైలుకు పంపిన అతని ఆగడాలు ఆగకుండా ఇంకా మితిమీరి ప్రజలపై పడి దోచుకుంటున్నడు. ప్రస్తు తం ఈ బాబా ఆగడాలకు అడ్డుకట్ట వేసే వారే లేరా అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మూఢనమ్మకాలపై అవగాహన కల్పించే జనవిజ్ఞాన వేదిక లాంటి స్వచ్ఛంద సంస్థలు ఈయొక్క బాబా ఆశ్రమాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న ఆకృత్యాలపై ప్రజలను చైతన్య పరచాలి స్థానిక పోలీసులు అతనిపై చర్య తీసుకోవాలి ఇప్పటికైనా ఈ బాబా ఆగడాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ బాబా తన కుమారుడు చనిపోయినప్పటినుండి అతని కుమారునిపై ఒక గుడి కట్టించి వేణుగోపాలస్వామి తనపై ఆవగించి జరిగేది జరగబోయేది చెప్తానంటూ ప్రచారం చేసుకుని ఒక చింత చెట్టు కింద మొదలైన తన ప్రస్తానం ఇప్పుడు కోట్లకు పడుగెత్తి గుడులు కట్టించి దేవుని పేరు చెప్పి పూజలు చేస్తూ మూఢనమ్మకాలతో తన వద్దకు వచ్చిన ప్రజలకు లేనిపోని సమస్యలు అంట గట్టి క్షుద్ర పూజలు చేస్తానంటూ సర్ప దోషం, యంత్రాలు కట్టుట ,వాస్తు దోషం ,ఆరోగ్య సమస్యలు ఉన్నాయంటూ కల్లబొల్లి మాటలు చెబుతూ కొబ్బరికాయలు, నిమ్మకాయలు తో ,వనమూలికలతో నయం చేస్తానంటూ దోషాలు ఉన్నవారికి అమావాస్య, పౌర్ణమి ఆదివారం,గురువారం పూజలు చేయించుకోవాలని మీ ఇంటి వద్ద అయితే మీ ఇంటి వద్ద లేదంటే ఆశ్రమంలో కూడా పూజలు చేసుకోవచ్చని ప్రజలను నమ్మిస్తూ ప్రజలను భయభ్రాంతులను చేస్తూ కోట్లాది రూపాయలు వారి వద్ద లాగుతున్నాడని ఈ పూజలు చేయకపోతే మీ ఇంట్లో ఎవరైనా ఒకరు మరణిస్తారని చెప్పడంతో ప్రజలు భయభ్రాంతులకు గురై తాను చెప్పినట్లు లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకుంటూ ఇల్లు గుల్లాలు చేసుకుంటున్నారు. భార్యాభర్తలు ఏమైనా సమస్య ఉంటే వారి వద్దకు వెళితే భార్య భర్తలతో విడివిడిగా మాట్లాడుతూ అక్రమ సంబంధాలు అంటగడుతూ వారం రోజులపాటు గుడిలో పూజ చేసుకోవాలంటే మహిళలను అశ్రమంలో ఉంచుకొని భర్తలను ఇంటికి పంపియడం మగవారిని అయితే లక్షలాది రూపాయలు ముట్ట చెప్పాలని చెప్పడంతో విధిలేక అప్పులు చేసైనా సరే బాబాకు సమర్పించడం జరుగుతుందని ఇలా లక్షల రూపాయలు సంపాదించిన బాబా గత ప్రభుత్వంలో ఎంపీటీసీగా అప్పటి అధికార పార్టీ బిఆర్ఎస్ తరపున నిలబడి ఓడిపోవడం కూడా జరిగింది. ప్రస్తుతం కాంగ్రెస్ గవర్నమెంట్ లోనైనా ఇతనిపై చర్య తీసుకుని ఇతని ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

# ఎరుకల కులస్తులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి

**పెద్దపల్లి, ఏప్రిల్ 9 (ప్రజాతీర్పు):**




రాష్ట్రంలో 8లక్షల జనాభా కలిగి ఉన్న ఎరుకల కులస్తుల కోసం ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నేరవేర్చకపోవడం భాదకరమని, వెంటనే వాటిని నెరవేర్చలని తెలంగాణ ఎరుకల ప్రజాసమితి రాష్ట్రఅధ్యక్షులు కెమసారం తిరుపతి అన్నారు. గురువారం రోజున పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి అధ్యక్షుతన నిర్వహించిన మీడియా సమావేశంలో కెమసారం తిరుపతి మాట్లాడుతూ ఎరుకల కులస్తులకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఎరుకల కులస్తులు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలుగా అవకాశాలు దక్కలేదని, ఇప్పటివరకు అందని ద్రాక్షగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూములలో అక్కడక్కడ గ్రామీణ పారతాల్లోందులు పెంచుకోవడానికి షెడ్లు నిర్మించుకున్న ఎరుకల కులస్తుల పై అగ్రవర్గాలు దాడులు చేస్తున్నాయని అన్నారు.ఎరుకల కులస్తులపై మరోసారి దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పందుల పెంపకందారులకు ప్రతి కుటుంబానికి 5ఎకరాల భూమి ఇవ్వాలన్నారు. ప్రత్యేక ఏకలవ్యకార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 500కోట్ల బడ్జెట కేటాయించాలన్నారు. ఎరుకల సంస్కృతి ఐన తట్టల అల్లకము, నాంచారమ్మ సోది, నాంచారమ్మ జాతర, ఏకలవ్య జయంతి తదితర సంస్కృతిక కార్యక్రమాలను ప్రభుత్వ పరంగా ఏడాదికోసారి రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించలన్నారు. బల్దియాల్లో పందులను చంపి మా ఉపాధి దెబ్బతీస్తున్నారు కావున పందుల యజమానులకు కార్పొరేషన్, మున్సిపాలిటీలలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. శాస్త్రీయ పద్ధతిలో పందుల పెంపకం కోసం ప్రభుత్వమే శిక్షణ ఇప్పించి 100% సబ్సిడీతో పందుల ఫామ్స్ ఏర్పాటు చేయలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న మున్సిపాలిటి పరిధిలో నిర్మించియున్న షట్టర్లలో పంది మాంసం దుకాణం కోసం 10 షటర్లు కేటాయించాలన్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రతి ఎరుకల కుటుంబానికి 10 లక్షల ఋణాలు ఇవ్వటంతో పాటు ప్రత్యేక ఎస్‌టీ కమీషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాద్యక్షులు మానుపాటి శ్రీనివాస్, తిరుపులు సంపత్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రేవెళ్ళి తిరుపతి, మంచిర్యాల జిల్లా అద్యక్షులు ఉంద్రాళ్లు ఎల్లర్యు, సార్ల తిరుపతి, లోకిని శారద, కర్ర రామమల్లమ్మ, మానుపాటి కనుకమ్మ, బిజిలి శ్రీనివాస్, అంజి, మాను పాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పాత్రికేయులు పని చేయాలి.

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) ఏప్రిల్ 9 :**

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులు పాత్రికేయులని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ ప్రెస్ క్లబ్ (ఐ జె యు) నూతన కార్యవర్గాన్ని గురువారం అయన సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సామజిక సేవలో, సాంఘిక సేవలో ముందుండి సాంఘీక దురాచారాలను రూపుమాపడం లో పాత్రికేయులది ప్రధాన పాత్ర అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండా గా పాత్రికేయులు ముందుకు సాగుతున్నరన్నారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన రాపెల్లి శ్రీనివాస్, నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు కంకణాల సాయి శరత్ బాబు, ప్రధాన కార్యదర్శి ఉల్లెందుల మల్లేశం, కోశాధికారి గడీల ప్రవీణ్, సహాయ కార్యదర్శి మదాం బాబు, కార్యవర్గ సభ్యులు తుపుకారి శ్రీనివాస్, కొక్కుల శ్రీనివాస్, సయ్యద్ హబీబ్ పాషా, గొంగల్ల రవికుమార్, పోకల ఆంజనేయులు, ఎనుగందుల నగేష్, కాజా నయిమోద్దీన్, సీనియర్ పాత్రికేయులు రేగుల దేవెందర్, గోగీకారి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.



## సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 9**

సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి ఎ. భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్ లతో కలిసి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఎల్.పి.జి. సరఫరాలో ఏర్పడిన అంతరాయాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు, పైప్‌లైన్ సహజ వాయువు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని, అనుమతుల ప్రక్రియను సరళీకరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులకు సంబంధించిన అనుమతులను 24 గంటలలో మంజూరు చేసే విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని, ఆలస్యం అయితే 'డీమ్డ్ పర్మిషన్ గా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు సంబంధించిన రెంటల్/లీజ్ ఛార్జీలను తాత్కాలికంగా మాఫీ చేయడం జరిగిందని, పనుల వేగవంతానికి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థలకు 24 గంటల పని సమయం, శబ్ద కాలుష్యం నిబంధనలను పాటించేలా అనుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పి.ఎన్.జి., ఎల్.పి.జి. మధ్య సమన్వయాన్ని పౌరసరఫరాల శాఖ సమర్థవంతంగా నిర్వహించాలని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు నిరంతర ఇంధన సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## బెల్లంపల్లి రైల్వే కార్మికుల సమస్యలు జీ ఎం,డీ ఆర్ ఎం ల దృష్టికి తీసుకువెళ్లి పరిస్కరిస్తా

సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ సెక్రెటరీ రవీందర్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 9**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లో రైల్వే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్, సికింద్రాబాద్ డివిజనల్ మేనేజర్ ల దృష్టికి తీసుకువెళ్లి,పరిష్కరించేందుకు కృషి చేస్తానని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజనల్ సెక్రెటరీ రవీందర్ తెలిపారు. గురువారం పట్టణంలోని రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యాలయం లో జరిగిన యూనియన్ బెల్లంపల్లి బ్రాంచి మొదటి బీ ఈ సీ సమావేశానికి పీ రవీందర్ ముఖ్యాతిధి గా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లిలో రైల్వే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను బ్రాంచ్ చైర్మన్ ఎస్ నాగరాజు సెక్రెటరీ జీ సాంబశివుడులు డివిజనల్ సెక్రెటరీ కి విన్న వించారు.బెల్లంపల్లి లోకో పైలట్ వెయిటింగ్ హాల్ నిర్మించాలని క్రూ లాంచ్ ఇంజనీరింగ్ పిడబ్ల్యుఐ ఆఫీసులలో మినీ వాటర్ ప్లాంట్ ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు రవీందర్ ను కోరారు. అంతే కాకుండా లోకో పైలట్ లాబీ ఆర్వో ప్లాంట్ రిపేర్ చేసేలా,బెల్లంపల్లి క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి పరచాలని, బెల్లంపల్లి లో రైల్వే క్వాటర్స్ బ్యాక్ సైడ్ డ్రైనేజ్ కాలువ నిమించేలా రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలు తీసుకువెళ్లాలని వారు కోరారు. బెల్లంపల్లి రైల్వే కాలనీలో రైల్వే కార్మికుల క్వార్టర్స్ ను పూర్తిస్థాయిలో మరమత్తులు చేసేలా, మంచిర్యాల పాయింట్స్ మెన్ లకు ఎనిమిది గంటల పని విధానం. అమలుపరిచేలా చూడాలని,మంచిర్యాల లో ఆర్వో ప్లాంట్ వెంటనే ఓపెన్ చేసేలా చర్యలు తీసుకోవాలని వారు డివిజనల్ సెక్రెటరీ కి సమస్యలు విన్నవించగా ఈ సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా డివిజనల్ సెక్రెటరీ బెల్లంపల్లి బ్రాంచి నాయకత్వానికి హామీ ఇచ్చారు. బెల్లంపల్లి బ్రాంచ్ లో ఉన్న అన్ని సమస్యల గురించి చర్చించడం జరిగిందన్నారు. ఈ సమావేశం లో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూ నియన్ జోనల్ వర్కింగ్ కమిటీ మెంబర్ నవనీత్.బెల్లంపల్లి బ్రాంచ్ ట్రెజరర్ షాకింగ్ మీనా, ఇతర ఆఫీస్ బేరర్స్ వర్కింగ్ కమిటీ మెంబర్స్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.



## విద్యుత్ కార్మికుల రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె కొనసాగింపు

రెండో రోజు కూడా 100% హాజరుతో ఉద్యమం ఉధృతం

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 09 (ప్రజాతీర్పు)**

విద్యుత్ కార్మికుల రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరుకొని ఉధృతంగా కొనసాగుతోంది.రాష్ట్రంలోని అన్ని డివిజన్లలో కార్మికులు భారీ సంఖ్యలో సమ్మెలో పాల్గొంటూ తమ డిమాండ్ల సాధన కోసం పోరాటం కొనసాగిస్తున్నారు.కార్మికుల ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గతంలో ప్రస్తుత విద్యుత్ మంత్రి బట్టి విక్రమార్క పాదయాత్ర సమయంలో తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, అయితే ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ఆ హామీలు అమలు కాలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటి వరకు పలు మార్లు ప్రభుత్వానికి, యాజమాన్యానికి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, సంస్థలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులను విస్మరించడం అన్యాయమని తెలిపారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని విభాగాల్లో 100 శాతం మంది కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు.ఇప్పటికైనా యాజమాన్యం స్పందించకపోతే సమ్మెను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ప్రధాన డిమాండ్లు: ఆర్టిసన్లకు వారి విద్యార్హతల ప్రకారం ఉద్యోగాలు కల్పించాలి,ఆర్టిసన్లకు ఏ పి స్ ఈ బి రూల్స్ అమలు చేయాలి,మీటర్ రీడర్ కార్మికులకు జి ఒ నం. 11 వెంటనే అమలు చేయాలిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గోదావరి జలాలతో రైతుల ఆశలు నెరవేర్చిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 9:**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల గ్రామ చెరువులో గోదావరి జలాలు చేరడంతో గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. చెరువు నిండుగా నీటితో కళకళలాడుతుండగా, గంగమ్మ తల్లికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ---ఎదురుగట్ల చెరువుకు గోదావరి జలాలు చేరడం వెనుక ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరంతర శ్రమ, దూరదృష్టి ఉందని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న చిత్తశుద్ధి వల్లే ఈ రోజు చెరువు నిండుగా నీటితో కళకళలాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.సోయినేనీ కరుణాకర్. గ్రామ సర్పంచ్ కడారి తిరుపతి సంధ్య.అడిక శ్రీనివాసరెడ్డి జైపాల్ రెడ్డి పొన్నం మల్లేశం నేదూరీ నరసయ్య పాలకుర్తి శంకరయ్య రోమాల ప్రవీణ్ వంగపల్లి మల్లేశం గంగారెడ్డి భూమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ప్రకాష్ రామస్వామి బాలయ్య కిషన్ నాగేందర్ నాగరాజు కొమురయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్లు.రైతులు పాల్గొన్నారు

## విద్యుత్ వైర్ల తొలగింపుతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఊపిరి...

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో శాశ్వత పరిష్కారం
- కృతజ్ఞతలు తెలిపిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు బింగి రేణుక

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 9**



వేములవాడ పట్టణంలోని కోరుట్ల రోడ్ భీమేశ్వర ఫంక్షన్ హాల్ సమీపంలో ప్రమాదకరంగా వెళ్లిన విద్యుత్ వైర్లు కారణంగా ఆగిపోయిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఊరట లభించింది.. లబ్ధిదారురాలు బింగి రేణుకకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి పైనుండి విద్యుత్ లైన్ వెళ్లడంతో పనులు నిలిచిపోయాయి. సమస్య పరిష్కారం కోసం రేణుక ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఆది శ్రీనివాస్, టీఎస్ ఎన్‌పీడీసీఎల్ అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకునేలా ఆదేశించారు. గురువారం టీఎస్ ఎన్పీడీసీఎల్ అధికారులు ప్రమాదకర విద్యుత్ లైన్‌ను తొలగించడంతో ఇంటి నిర్మాణానికి ఉన్న అడ్డంకి తొలగిపోయింది. సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో లబ్ధిదారురాలు రేణుక ఊపిరి పీల్చుకున్నారు. సమస్యను పరిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు, వార్డు కౌన్సిలర్ సంగీత- శ్రీకాంత్ కు బింగి రేణుక కృతజ్ఞతలు తెలిపారు...



## గాలిపెల్లి ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి నియామకం

**(వెగ్గళం రాధాకిషన్, ప్రజాతీర్పు ఇల్లంతకుంట) ఏప్రిల్ 9**

గాలిపెల్లి ఉప మండల కేంద్రంలోని హరి హర దేవాలయం ఆవరణలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహణకు సంబంధించి వివిధ గ్రామాల నుండి వచ్చిన సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఖండ జాగరణ సమితి సభ్యులు బత్తిని ఆంజనేయులు, కాసుపాక కిషన్ పాల్గొన్నారు. ఉప మండలంలోని ఐదు గ్రామాల నుండి కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు. హిందూ సమ్మేళనం విజయవంతంగా నిర్వహించేందుకు హిందూ సమ్మేళన నిర్వహణ సమితిని ఏర్పాటు చేశారు. ఈ సమితి అధ్యక్షుడిగా గాలిపెల్లి గ్రామానికి చెందిన మల్లు దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కోమటిరెడ్డి శ్రీనివాస్, కోశాధికారిగా అయ్యన్న గారి హరికృష్ణ రెడ్డి ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు మల్లు దేవేందర్ రెడ్డి ఉపాధ్యక్షుడు , కార్యదర్శులు మరియు ఇతర కార్యవర్గ సభ్యులను నియమించారు. ఈ నెల 19వ తేదీ, ఆదివారం ఉదయం 9 గంటలకు హరి హర దేవాలయంలో హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతో ప్రజలకు తంటాలు

- సమస్యను తొలగించాలని మున్సిపల్ కమిషనర్కు వినతి పత్రం అందజేత

**హుస్నాబాద్ ఏప్రిల్ 9 (ప్రజాతీర్పు)**

నివాస గృహాల మధ్య ఉన్న తుంగ గడ్డి మరియు పూతతో పట్టణ ప్రజలకు, కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి అన్నారు. తుంగ గడ్డితో ఎదురవుతున్న సమస్యను తొలగించాలని కోరుతూ గురువారం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని నాగులమ్మ రోడ్డు పక్కన ఉన్న కాళీ ప్రదేశంలో అధికంగా మొలిచిన తుంగ గడ్డిని తొలగించి కాలనీవాసులకు ఊరట కలిగించాలని పేర్కొన్నారు. ఇంట్లో ఉన్న వస్తువులపై తుంగపూత పడడంతో శ్వాస కోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో తుంగ మొలిచి పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇండ్లలోకి వస్తుందన్నారు. అందువల్ల వెంటనే దానిని తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ గాదెపాక రవీందర్, దొంతర బోయిన శ్రీనివాస్, మోహన్ రెడ్డి మరియు కాలనీవాసులు ఉన్నారు.



## గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సినేషన్ కార్యక్రమం

**పెగడపల్లి, ఏప్రిల్ 9 (ప్రజాతీర్పు)**



పెగడపల్లి మండలం లోని రాముల పల్లె గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధులకు వ్యాక్సినేషన్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ అమీరిశెట్టి లక్ష్మీనా రాయణ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మరియు ఉప సర్పంచ్ బాదిన వేణి మధు మరియు పశు వైద్య అధికారిని మరియు సిబ్బంది మరియు వార్డు సభ్యులు పెద్దిరాజు మరియు గ్రామ ప్రజలు పాల్గొని ఇట్టి శిబిరాన్ని ప్రారంభించినారు

# ఎయిడ్స్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం

- ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించడం ద్వారా సమాజాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకోవచ్చు కలెక్టర్
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్,ఏప్రిల్ 09 (ప్రజా తీర్పు ):**




ఎయిడ్స్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల కింద నాలుగో రోజు ఎయిడ్స్ పై అవగాహన, నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం రెడ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ , ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సునీత ,డి సి హెచ్ ఎస్ శివ దయాల్, నర్సింగ్ కాలేజ్ బాలికలు హాజరై, ఈ రెడ్ రన్ వాకథాన్ ర్యాలీని జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి రామ్ దాస్ చౌరస్తా వరకు వరకు ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పిస్తూ ఈ రెడ్ రన్ వాకథాన్ ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎయిడ్స్ (ఎ×ఎ/హా×ఱా) వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఎయిడ్స్ ఒక నివారించలేని (అఅఎబతీఖఎశ్రీవ) వ్యాధి అయినప్పటికీ, సరైన జాగ్రత్తలు తీసుకుంటే దీనిని అరికట్టవచ్చని తెలిపారు. అసురక్షిత లైంగిక సంబంధాలు, సంక్రమిత రక్తం (×అటవష్వవస దీశ్రీశీస ఎతీఖఅంటబంఱశీఅ), వాడిన సిరంజీల ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందని వివరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ సురక్షిత పద్ధతులను పాటిస్తూ, జాగ్రత్తగా ఉండాలన్నారు. జిల్లాలో కూడా (385) హెచ్.ఐవిఎయిడ్స్ కేసులు) బాధితులకు జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వఆస్పత్రిలో లో గల ఏఆర్టీ కేంద్రంలో అవసరమైన చికిత్స అందిస్తున్నామన్నారు. . ఈ మేరకు బాధితులు భయపడకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందాలని సూచించారు. రాందాస్ చౌరస్తాలో ఎయిడ్స్ నివారణపై


అదనపు కలెక్టర్ నగేష్ సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ. ఎటువంటి భయోందాలకు గురికాకుండా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించుకోవాలని పాజిటివ్ అని నిర్ధారణ అయితే తగు జాగ్రత్తలు తీసుకుంటూ హెచ్ఐవి వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పల్లెల్లో, పట్టణాల్లో ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించేందుకు కళాజాతలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ కార్యక్రమాలలో పాల్గొని, వ్యాధి గురించి సరైన సమాచారం తెలుసుకోవాలని కోరారు. ర్యాలీలో వైద్య అధికారులు, ఆశాలు, సిబ్బంది, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, చేతిలో ప్లకార్డులు పట్టుకొని "ఎయిడ్స్ నివారణ" నినాదాలతో ప్రజలకు సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీరామ్ ,ఇతర సంబంధిత వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఎన్జీఓలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్ అవగాహన నివారణ ప్రచారం

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 9**

మంచిర్యాల జిల్లా డి,ఎం, హెచ్,ఓ,శాఖ ఆధ్వర్యంలో, దిశ దిశా నిర్వహణలో స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ జి,జి,హెచ్,లో నేడు ప్రజా పాలనా ప్రగతి ప్రణాలికా 99 రోజులా కార్యక్రమంలో భాగంగా ఎయిడ్స్ అవగాహన మరియు నివారణ ప్రచార ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎయిడ్స్ వ్యాధి పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక వాకథాన్ నిర్వహించారు. ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని మరియు సురక్షిత జీవన శైలిని అలవర్చుకోవాలని ఈ వాకథాన్ ద్వారా అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు: డాక్టర్ ఎస్.అనిత డిఎంహెచ్వో, డాక్టర్ వేదవ్యాస్,సూపరింటెండెంట్, జి,జి,హెచ్, డాక్టర్ సుధాకర్ నాయక్, పిఓ, ఎయిడ్స్ ఽ లెప్రసీ, డాక్టర్ అరుణ శ్రీ, పిఓ, ఎం,సి,హెచ్, డాక్టర్ శ్రీమన్నారాయణ,ఆర్,ఎం,ఓ, జి,జి,హెచ్,నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ సుజాత,పాల్గొన్న ప్రముఖులు.. సి,హెచ్,ఓ,నామ్ దేవ్, డివై. మాస్ మీడియా ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ, శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, సిహెచ్ఓ, వెంకటేశ్వర్లు, దిశ సిపిఎం, నీలిమ, డిఎండిఓ,సంతోష్, ఐసీటీసీ, శ్రీనివాస్, నరేందర్, నర్మద, పాల్గొన్నారు. వీరితో పాటు గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, స్నేహ, ఎన్జివో,పవన్, కీరవాణి, లింక్ వర్కర్స్ స్కీమ్.



# ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు ధర్మసమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు

**జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్ 9 (ప్రజా తీర్పు)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న సమ్మెకు ధర్మసమాజ్ పార్టీ బిసీ, ఎస్సీ, ఎస్టీ జిల్లా కమిటి పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కొత్తూరు రవీందర్ మాట్లాడుతూ.. ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆర్థిక భారం లేని వారి డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగులను మోసం చేసి ఆర్టిజన్ కార్మికులుగా మార్చిందని ఆయన ఆరోపించారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే అది తెలంగాణ ప్రజలకు సమస్యగా మారే ప్రమాదం ఉందని అన్నారు. ఈ పరిస్థితి కొనసాగితే రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఆర్టిజన్ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ధర్మసమాజ్ పార్టీగా కార్మికులతో కలిసి ఏ పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని, వారికి పూర్తి సంఘీభావం తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వంగపండ్ల రాజయ్య యాదవ్, కొయ్యడ రమేష్, రేణిగుంట్ల మహేష్, మహేందర్, శీలపాక హరీష్ పాల్గొన్నారు.




# కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా జిల్లా ఆసుపత్రిలో సేవలు

**పెద్దపల్లి, ఏప్రిల్ 9 (ప్రజాతీర్పు)**

కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో సేవలు అందిస్తున్నారని పెద్దపల్లి బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మెన్ కొండి సతీష్ అన్నారు. వరల్డ్ హెల్త్ డే సందర్భంగా వైద్యవిభాగంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నాలుగు రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న సందర్భంగా డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్‌ను బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు కొండి సతీష్ మాట్లాడుతూ, పేద రోగులను దృష్టిలో ఉంచుకొని వారికి ఆర్థిక భారం లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నారని జిల్లా ఆసుపత్రి వైద్యబృందాన్ని అభినందించారు. అన్ని విభాగాల్లో మెజర్ శస్త్రచికిత్సలు, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తూ "వైద్యో నారాయణో హరి" అనే నానుడికి నిదర్శనంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ప్రతి రోజు 1000కు పైగా ఓపీ కేసులు, 200కు పైగా ఐపీ కేసులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. సాధారణంగా హైదరాబాద్‌లో జరిగే శస్త్రచికిత్సలను సైతం జిల్లా కేంద్రంలోనే విజయవంతంగా నిర్వహించటం గొప్ప విషయమన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చులు చేయకుండా, జిల్లా ఆసుపత్రిలోనే అనుభవజ్ఞులైన శిశు వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నందున ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి ఉచిత సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు అరగొండ రాజ్‌కుమార్, మిట్టపల్లి శ్రీను, గుమ్మడి ప్రసాద్, తిరుమలేష్, అరుణ్, రవి పాల్గొన్నారు.

# ఎన్ఎస్ యుఐ ఆవిర్భాగ దినోత్సవ శుభాకాంక్షలు షేక్ హాజీ బాబా

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్09**



మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా మాట్లాడుతూ నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఇది భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన విద్యార్థి విభాగం. ఈ విభాగం దివంగత ప్రధానమంత్రి కీర్తిశేషులు ఇందిరా గాంధీ 1971 ఏప్రిల్ 9న కేరళ స్టూడెంట్స్ యూనియన్ ఽ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ఛత్ర పరిషత్‌లను విలీనం చేసి ఎన్ఎస్‌యూఐ సంస్థను ఏర్పాటు చేశారు. విద్యార్థుల హక్కుల సాధనలో అగ్రగామిగా నిలిచిన ఎన్ ఎస్ యుఐ కి వందనాలు... నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ( ఎన్ ఎస్ యు ఐ ) 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులు, విద్యార్థులకు మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

# హిందూ కోడ్ బిల్లు సామాజిక సమానత్వానికి బలమైన పునాది

**దుర్గం ప్రమీల నగేష్**

**పెద్దపల్లి, ఏప్రిల్ 9 (ప్రజా తీర్పు)**



భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్లు దేశంలో సామాజిక సమానత్వ స్థాపనకు కీలకమైన మైలురాయిగా నిలిచిందని సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు దుర్గం ప్రమీల నగేష్ అన్నారు. ఏప్రిల్ 9 చారిత్రక ప్రాధాన్యతను పురస్కరించుకుని గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. 1948లో ఇదే రోజున అంబేద్కర్ స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా హిందూ కోడ్ బిల్లును రాజ్యాంగ పరిషత్ ముందు ప్రవేశపెట్టారని ఆమె గుర్తుచేశారు. ఆ బిల్లు కేవలం చట్టపరమైన సంస్కరణ మాత్రమే కాకుండా, కుల, లింగ వివక్షలతో నలిగిన సమాజానికి సమానత్వ దిశగా నూతన దిశానిర్దేశం చేసినదని పేర్కొన్నారు. హిందూ సమాజంలో చెల్లాచెదురుగా ఉన్న ధర్మశాస్త్రాలు, న్యాయస్థాన తీర్పులు, సంప్రదాయాలను ఒకే చట్ట పరిమితిలోకి తీసుకువచ్చే లక్ష్యంతో ఈ బిల్లు రూపొందించబడిందని తెలిపారు. సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించి, సమగ్ర చట్టపరమైన వ్యవస్థను ఏర్పరచడం అంబేద్కర్ ప్రధాన ఆశయమని వివరించారు. హిందూ కోడ్ బిల్లుపై వచ్చిన విమర్శలకు సమాధానంగా అంబేద్కర్ "ఆచారాలను ధ్వంసం చేయడం కాదు, సమాజ శ్రేయస్సుకు అనుకూలమైన వాటికి చట్టబద్ధత కల్పించడం" లక్ష్యమని స్పష్టం చేశారని గుర్తుచేశారు. ఈ బిల్లుతో మహిళలకు ఆస్తి హక్కు, విడాకుల హక్కు, దత్తత హక్కు వంటి కీలక హక్కులు లభించాయని, స్త్రీ సాధికారతకు ఇది బలమైన పునాది వేసిందని ఆమె అన్నారు. తీవ్ర ప్రతిబంధకాల మధ్య ప్రారంభమైన ఈ సంస్కరణలు తరువాత విడతలవారీగా చట్టరూపం దాల్చి, నేడు మహిళల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. "ఒక దేశ అభివృద్ధిని ఆ దేశ మహిళల పురోగతితో కొలవాలి" అనే అంబేద్కర్ సందేశం నేటికీ సమాజానికి మార్గదర్శకమని దుర్గం ప్రమీల నగేష్ తెలిపారు. సామాజిక న్యాయం సాధనలో ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు.

# ప్రజలకిచ్చిన హామీలన్నీ అటకెక్కించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- బిజెపి నాయకులు మామిడిపల్లి ప్రసాద్

**ఎండపల్లి, ఏప్రిల్ 9 ( ప్రజా తీర్పు ):**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో చేర్చి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడినాక కాంగ్రెస్ మోసపూరిత హామీలన్నింటిని అటకెక్కిచ్చిందని ఎండపల్లి మండల బిజెపి నాయకులు మామిడిపల్లి ప్రసాద్ ఆరోపించారు. అంబేద్కర్ అభయ హస్తం కింద దళితులకు జీవనోపాధి కోసం 12 లక్షలు అందిస్తామని, మహాలక్ష్మి పథకంలో 18 సం. దాటిన మహిళలందరికీ నెలకు రూ.2500 అందిస్తామని, అలాగే సామాజిక భద్రత పింఛన్లు వృద్ధులకు, వితంతువులకు రూ.4000, వికలాంగులకు రూ.6000 పంపిణీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటిన తాత్సారం చేస్తూ పేద ప్రజలకు మొండి "చేయి" చూపే ఆలోచనల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా ప్రజా పాలనలో మాది రైతు సంక్షేమ ప్రభుత్వమని వేదికలపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే మంత్రులు వ్యవసాయ భూమిలేని కూలీలకు రూ.12000 ఏడాదికి అందజేస్తామని చెప్పి ఇంతవరకు ఏ ఒక్క కుటుంబానికి అందజేశారో రాష్ట్ర మంత్రులు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని మామిడిపల్లి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో

- నిందితుడికి 10 సంవత్సరాలు జైలు శిక్ష
- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 9:**



మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన పోక్సో కేసులో నిందుతుడికి 10 సంవత్సరాలు జైలు,5000 రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాధికా జైస్వాల్ గురువారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక మైనర్ అమ్మాయిని ఎ 2 ఎదురుగట్ల అజయ్ అంబేద్కర్ నగర్, వేములవాడ అతను ఏ 1 అయిన గౌరవేణి నాగరాజు జువేనైల్ కలిసి కిడ్నప్ చేసి బలవంతపు వేధింపులకు పాల్పడగా విక్టీమ్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని అప్పటి వేములవాడ డిఎస్పీ వెంకటరమణ దర్యాప్తు అనంతరం నిందితుడి రిమాండ్ చేసిన అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది. కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మహేందర్, కనిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 18 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. శాస్త్రీయ ఆధారాలు మరియు సాక్ష్యాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడైన ఎదురుగట్ల అజయ్ కు 10 సంవత్సరాల జైలుతో పాటు 5000/- రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఇట్టి కేసులో ఏ1గా ఉన్న గౌరవేణి నాగరాజు(జువేనైల్) కావడంతో అతనిపై కేసు జువినల్ కోర్టులో నడుస్తున్నది. ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కొలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలిసులు, ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. ఈకేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అప్పటి విచారణ అధికారి డిఎస్పీ వెంకటరమణ, ప్రస్తుత సి.ఐ వీరప్రసాద్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్, కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు,కోర్టు కానిస్టేబుల్ మహేందర్,సి ఎం ఎస్ కానిస్టేబుల్స్ నవీన్, వెన్నెల లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# ఎస్ సి కార్యాచరణ ప్రణాళికా ఈ నెల 16 వరకు గడువు పొడగింపు

**సిద్దిపేట, ఏప్రిల్ 9 (ప్రజాతీర్పు)**

ఎస్ సి కార్యాచరణ ప్రణాళికా 2025-26 - పాడి గేదెల పంపిణీ పథకం దరఖాస్తు గడువు పొడగింపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ సి కార్యాచరణ ప్రణాళికా 2025-26 ద్వారా సిద్దిపేట జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార అభివృద్ధి సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరానికి అమలు చేస్తున్న పాడి గేదెల పంపిణీ పథకం దరఖాస్తు గడువును ఈ నెల 16వ తేదీ వరకు పొడిగించారు. ఈ మేరకు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దీ.విజయ్ భార్గవ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మీ-సేవ ద్వారా పొందిన ఆదాయ ధృవీకరణ పత్రం, పట్టాదారు పాస్ బుక్ , ఫోటోలతో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి. దివ్యాంగులు సదరం సర్టిఫికేట్ జతపరచాల్సి ఉంటుంది. గేదెల పోషణకు కనీసం 10 గుంటల వ్యవసాయ భూమి ఉండాలని, ఒకవేళ భూమి లేని పక్షంలో గడ్డిని కొనుగోలు చేసి గేదెలను పోషించగల ఆసక్తి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా ఆన్ లైన్ దరఖాస్తు పూర్తి చేసి, దరఖాస్తు కాపీతో పాటు ఇతర ధృవీకరణ పత్రాలని గ్రామీణ ప్రాంతాల వారైతే సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో, పట్టణ ప్రాంతాల వారైతే మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. అర్హులైన ఎస్సీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రైల్వే ఓవర్ బ్రిడ్జిలకు జాయింట్ ఇన్‌స్పెక్షన్

- జమ్మికుంటలో రెండు 'రైల్వే ఓవర్ బ్రిడ్జిల' నిర్మాణానికి కసరత్తు.

**జమ్మికుంట, ఏప్రిల్ 09 ప్రజాతీర్పు**



దక్షిణ మధ్య రైల్వే లైన్ విస్తరణ ఆధునీకరణలో భాగంగా జమ్మికుంట పరిధిలోని కీలక ప్రాంతాల్లో రోడ్డు ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. రైల్వే అధికారులు రెవెన్యూ విభాగం సంయుక్తంగా గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.రైల్వే లైన్ అభివృద్ధిలో భాగంగా లెవల్ క్రాసింగ్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు ఈ బ్రిడ్జిలను ప్రతిపాదించారు. ఇందులో భాగంగా ప్రధానంగా రెండు చోట్ల తనిఖీలు చేపట్టారు. లెవెల్ క్రాసింగ్ 20 జమ్మికుంట - మడిపల్లి క్రాస్ రోడ్డు,లెవెల్ క్రాసింగ్ 25 బిజిగిర్ షరీఫ్ - పాపయ్యపల్లి గ్రామ క్రాస్ రోడ్డు.ఈ జాయింట్ ఇన్‌స్పెక్షన్ కార్యక్రమంలో జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ రైల్వే భూసేకరణ నిపుణులు పాల్గొన్నారు.రోడ్ సెక్టార్ రైల్వే భూసేకరణ నిపుణులు పి దేవరాజు, గిర్ధవార్లు సత్యనారాయణ, శంకర్, గ్రామపంచాయతీ ఆఫీసర్లు భూమి కొలతలు, సరిహద్దులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి, పాపయ్యపల్లి గ్రామ సర్పంచ్‌లు మ్యకమల్ల తిరుమల వెంకటేష్, అమరగొండ నిర్మలా బాబు రావు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. బ్రిడ్జిల నిర్మాణం వల్ల ప్రయాణికులకు సమయం ఆదా కావడమే కాకుండా, రైళ్ల రాకపోకలకు ఆటంకం కలగకుండా ఉంటుందని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# ప్రజలు మెచ్చేలా వైద్య సేవలు అందించాలి

- కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పల్లె దవఖాన ఆకస్మిక తనిఖీ

**చిగురుమామిడి ఏప్రిల్ 09 (ప్రజాతీర్పు)**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సేవలపై పేషంట్లతో మాట్లాడారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? సేవలు ఎలా ఉన్నాయి అని ఆరా తీశారు. అదేవిధంగా వైద్యులతోనూ మాట్లాడారు. ప్రజలు మెచ్చే విధంగా వైద్య సేవలు అందించాలని అప్పుడే వైద్యులకు ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. దీంతోపాటు ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం మరింత పెరుగుతుందని, పేషంట్లకు బాధ్యతయుతంగా వైద్య సేవలు అందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసీ ఓపి గది ఇతర విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా పక్కనే ఉన్న పల్లె దవాఖాన ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఇక్కడ వైద్య సేవలపై అటు ప్రజలు ఇటు అధికారులతోనూ మాట్లాడారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలంతా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ జగదీశ్వర్ తహసిల్దార్ రమేష్ వైద్యాధికారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.

**మెదక్, ఏప్రిల్ 09 (ప్రజా తీర్పు ):**

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చే సోమవారం నుంచి, అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమం నిర్వహణపై, సీఎస్ రామకృష్ణారావు, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని, అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించవలసిన అవసరం ఉందన్నారు. డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి, రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఎస్పీ... డి.బి శ్రీనివాసరావుఅధికారులతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 వ తేది నుంచి నిర్వహించే అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. 13వ తేదీన గ్రామీణ స్థాయిలో, గ్రామ సభలు నిర్వహించి, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు ఏమైనా ఉంటే గుర్తించి, ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. వారం రోజులపాటు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగేలా విద్యార్థులచే ర్యాలీలు, మండల స్థాయి కార్యక్రమాలు, వాహన చోదకులకు కంటి పరీక్షలు, తదితర కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. అన్ని కార్యక్రమాలలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను పెద్ద ఎత్తున భాగ్యస్వామ్యం చేయాలని అన్నారు. జిల్లా ఎస్పీ . డి. వి శ్రీనివాసరావు. మాట్లాడుతూ, అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమంలో పోలీసులు, అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని అన్నారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ....ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఫలితాలు సాధించాలి

కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**చిగురు మామిడి ఏప్రిల్ 09 (ప్రజాతీర్పు)**



కరీంనగర్ జిల్లా చిగురు మామిడి విద్యార్థులు పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఫలితాలు సాధించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం కలెక్టర్ చిత్రా మిశ్ర చిగురుమామిడి జడ్పీహెచ్ఎస్, చిన్నముల్కనూర్ మోడల్ స్కూల్ లను సందర్శించారు. చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ ఫలితాల్లో సరికొత్త చరిత్ర సృష్టించాలనీ, ఇందుకు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని సూచించారు. అంతకు ముందు కలెక్టర్ పాఠశాల పరిసరాలను పర్యవేక్షించారు. పాఠశాల విస్తీర్ణం మరియు విద్యార్థులు ఎంతమంది చదువుతున్నారనే విషయాలపై అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులకు అందుతున్న చదువు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముల్కనూరు గ్రామంలోని మోడల్ స్కూల్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు.మోడల్ స్కూల్ పరిసరాలు, భవన సముదాయాన్ని పరిశీలించారు. మోడల్ స్కూల్ లోఏమైనా పెండింగ్ వర్క్స్ ఉంటే వెంటనే కంప్లీట్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కే. మహేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, తహసిల్దార్ ముద్దసాని రమేష్, హుస్నాబాద్ ఏఎంసి చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,ఎంపీడీవో విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవార్డులకు జిల్లా కలెక్టర్ సహకారమే మూలం

- ఆసుపత్రుల్లో ఎన్నో సవాళ్లకు పరిష్కారం చూపిన కలెక్టర్
- ఏజెన్సీ ప్రాంత వైద్య సేవల్లో ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా భద్రాద్రి జిల్లా
- ధన్యవాదాలు తెలిపిన ఆసుపత్రి సూపరింటెండెంట్లు



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 9 (ప్రజా తీర్పు)**

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర స్థాయిలో ప్రదానం చేసిన అవార్డుల్లో సుమారు 20 శాతం అవార్డులు జిల్లా టీవీవీపీ ఆసుపత్రులకు దక్కిన సందర్భంగా ఆయా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు నేడు పాల్వంచలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అంకిత్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నాటి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ నుండి నేటి జిల్లా కలెక్టర్ అంకిత్ వరకు సంపూర్ణ మద్దతు, సహకారం వల్లనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని సూపరింటెండెంట్లు స్పష్టం చేశారు. వివిధ సమావేశాల్లో గౌరవ ఎమ్మెల్యేలు, మంత్రివర్యులు సూచించిన అంశాలను ముందుండి అమలు చేయడంలో కలెక్టర్ కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఆయన ముందడుగు, నిరంతర సహకారం సిబ్బందికి నైతిక బలం ఇచ్చి మెరుగైన ఫలితాలు సాధించడానికి దోహదపడిందన్నారు. సమయానుకూల ప్రణాళిక, ప్రోత్సాహం సిబ్బందిలో వృత్తి పట్ల నిబద్ధత పెంపొందించగా, ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ దూరప్రాంతాల్లో ఆరోగ్య సేవలు, వసతులు, ప్రమాణాల మెరుగుదలకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ, చొరవ చూపినట్లు పేర్కొన్నారు. గత ఒకటిన్నర సంవత్సరంగా దూరప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను బలోపేతం చేయడానికి విస్తృత చర్యలు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో రక్త నిల్వ కేంద్రాల స్థాపన, ఆపరేషన్ థియేటర్ల అభివృద్ధి, నిపుణులైన వైద్యులను ప్రోత్సాహకాలతో నియామకం, డయాలిసిస్ కేంద్రాల ఏర్పాటు, ఒపీడీ మరియు ఆపరేషన్ థియేటర్ పరికరాల సమీకరణ, డిజిటల్ ఎక్స్-రే, ఈసీజీ యంత్రాల ఏర్పాటు, ఆసుపత్రుల మరమ్మత్తులు, పునరుద్ధరణ, సీసీ కెమెరాలు, తాగునీటి సౌకర్యాలు, డైట్, శానిటేషన్ సదుపాయాలు, వార్డుల్లో ఏసీ లు, కూలర్లు తదితర మౌలిక వసతులు మెరుగుపరచబడినట్లు వివరించారు. ఈ చర్యల ఫలితంగా అవుట్‌పేషెంట్, ఇన్‌పేషెంట్ రోగుల సంఖ్య గణనీయంగా పెరిగి, ఆసుపత్రుల్లో పడకలు సరిపోని స్థితి ఏర్పడినట్లు తెలిపారు. ప్రసవాలు, శస్త్రచికిత్సలు భారీగా పెరిగి, టోటల్ నీ రీప్లేస్‌మెంట్, ల్యాపరోస్కోపిక్ వంటి స్పెషాలిటీ సేవలు విజయవంతంగా నిర్వహించబడుతున్నట్లు పేర్కొన్నారు. క్లిష్ట కేసులను స్థానికంగానే నిర్వహించడం వల్ల రిఫరల్ కేసులు గణనీయంగా తగ్గినట్లు తెలిపారు. ఈ కృషికి రాష్ట్ర ప్రభుత్వం నుండి గతం లో సైతం గుర్తింపు లభించడంతో పాటు ఐటీడీఏ పిఓ , రాష్ట్ర టీవివీపీ కమిషనర్, ఆరోగ్య కార్యదర్శి, ఆరోగ్య మంత్రివర్యులు తదితర ఉన్నతాధికారుల నుండి ప్రశంసలు అందినట్లు తెలిపారు. స్థానిక శాసన సభ్యులు కూడా తెలంగాణ శాసనసభలో ఈ సేవలను అభినందించడం చారిత్రాత్మక ఘట్టం గా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని ఆసుపత్రుల సూపరింటెండెంట్లు జిల్లా కలెక్టర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్లు డాక్టర్ రామకృష్ణ, రామ్ ప్రసాద్, గౌరీ ప్రసాద్, హర్ష వర్ధన్, జీ జీ హెచ్ సూపరింటెండెంట్ రాధ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసిన ఆర్టీసీ డీఎం

భద్రాచలం తలంబ్రాలు సమర్పణ

**మెదక్, ఏప్రిల్ 09 (ప్రజా తీర్పు ):**

మెదక్ జిల్లా తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ రీజనల్ మేనేజర్, విజయభాస్కర్ మెదక్ ఆర్టీసీ డిఎం సురేఖ తో కలిసి మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ తలంబ్రాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఆర్టీసీ బస్సులలో మహాలక్ష్మి పథకం మహిళలకు సమర్థవంతంగా వినియోగించుకుంటున్న నేపథ్యంలో హర్షించదగ్గ విషయంగా కలెక్టర్ ఆర్టీసీ అధికారులు కొనియాడారు.




# హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఆదాయ వేలం నిర్వహణ

**హుస్నాబాద్ ఏప్రిల్ 09 (ప్రజాతీర్పు)**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున ఆదాయ వేలం నిర్వహించబడింది. ఈ వేలంలో భాగంగా చీరలు, కనుములు పోగుచేసి అమ్ముకునేందుకు 4 లక్షల 32 వేలు,మిశ్రమ బియ్యం పోగు చేసుకునేందుకు 3 లక్షల 22 వేలు,పచ్చి కొబ్బరి ముక్కలు పోగు చేసుకునేందుకు 1 లక్ష 23 వేలు, లడ్డు పులిహోర ప్రసాదములు అమ్ముకునేందుకు 1 లక్ష 23 వేలకుఅలాగే వ్యయ వేలంలో భాగంగా తడకలు, పందిర్లు (5 వేల ఫీట్లు) ఏర్పాటు చేయడానికి 6 వేలకు టెండర్లను గుత్తేదారులు వేలం ద్వారా పొందారు. టెంకాయలు, పూజా ద్రవ్యాలు అమ్ముకునే హక్కు మిశ్రమ బియ్యం, వస్త్రములు పోగు చేసుకునే హక్కు (10 నెలలకు)ఎలక్ట్రికల్ డెకరేషన్ క్యాటరింగ్,పారిశుద్ధ్యం వాయిదా పడిన ఈ వేలాలను తిరిగి ఈ నెల 16 న టెండర్ వేలం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి పి. కిషన్ రావు, ఆలయ మాజీ కమిటీ చైర్మన్ లు, సభ్యులు , ఆలయపూజారులు, టెండర్ వేలం దారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 13 నుండి 18 వరకు "అరైవ్ అలైవ్" కార్యక్రమం నిర్వహణ - సీఎస్ రామకృష్ణ

**భద్రాది కొత్తగూడెం ఏప్రిల్ 9 (ప్రజా తీర్పు )**

రహదారి ప్రమాదాల నియంత్రణకు సమన్వయంతో చర్యలు -- డీజీపీ శివధర్ రెడ్డి



హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, డీజీపీ శివధర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని 13-04-2026 నుండి 18-04-2026 వరకు నిర్వహించడంపై సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణ మాట్లాడుతూ రవాణా శాఖ, హోం శాఖలు సంయుక్తంగా ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. దేశంలో రహదారి ప్రమాదాలు అధికంగా ఉండటం వల్ల చెడు పేరు వస్తోందని, రాష్ట్రంలో రోజుకు సుమారు 20 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఈ ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ రహదారి భద్రత అనేది ప్రమాదాల నివారణలో కీలకమని పేర్కొన్నారు. గత సంవత్సరం నిర్వహించిన అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రమాదాలు కొంత మేర తగ్గినట్లు తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు.

**కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం:**

13-04-2026న గ్రామస్థాయిలో రహదారి భద్రతపై గ్రామసభలు నిర్వహించి, రహదారి భద్రత కమిటీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి కమిటీలో 8 నుండి 9 మంది సభ్యులు ఉండి, అందులో కనీసం ముగ్గురు మహిళలు ఉండాలని సూచించారు. రహదారుల సమస్యలు, ప్రమాదాలకు కారణాలు చర్చించి, భద్రత ప్రతిజ్ఞ చేయించాలని పేర్కొన్నారు. 14-04-2026న అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఎన్జీవోలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటి కారణాలను విశ్లేషించి పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. కనీసం కొన్ని బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటిని ప్రమాదరహితంగా మార్చాలని అన్నారు. 15-04-2026న చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు నిర్వహించి, పాఠశాలల వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులకు హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలపై బోర్డులు ఏర్పాటు చేయాలని, సురక్షిత బస్సు ప్రయాణంపై పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. కాలనీలు, కమ్యూనిటీ హాళ్లలో అవగాహన సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. 16-04-2026న సోషల్ మీడియా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రభుత్వ ఉద్యోగులు రహదారి భద్రతలో ఆదర్శంగా నిలవాలని తెలిపారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, ఆటో, లారీ, బస్సు డ్రైవర్ల లైసెన్సులు, పత్రాల తనిఖీలు చేపట్టాలని సూచించారు. 17-04-2026న గోల్డెన్ అవర్ రెస్పాన్స్ ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించి, పోలీసు, అంబులెన్స్ సిబ్బందికి ప్రథమ చికిత్స, బాధితుల సంరక్షణ, గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని తెలిపారు. అత్యవసర కాల్స్ (100/112) వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. 18-04-2026న ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కౌన్సెలింగ్ నిర్వహించి, వేగ పరిమితి బోర్డులు, లేన్ క్రమశిక్షణ, రహదారి సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పాఠశాల బస్సుల భద్రత తనిఖీలు, డ్రైవర్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పాఠశాలల వద్ద సురక్షిత జోన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 38 బ్లాక్ స్పాట్లను ప్రమాదరహితంగా మార్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి స్థానికంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మండల, మున్సిపల్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి పూర్తి కార్యాచరణ సిద్ధం చేయాలని తెలిపారు.

రహదారి భద్రతపై వినూత్న కార్యక్రమాలు చేపట్టి, కళాజాత బృందాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. రాత్రివేళ రహదారులపై జంతువుల సంచారం వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు పశు సంవర్ధక శాఖతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. అధిక ఎల్ఈడి లైట్ల వినియోగం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నందున వాటిపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని, రహదారుల వెంట ఉన్న అక్రమ ఫ్లెక్సీలు తొలగించాలని ఆదేశించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, పిల్లలు, తల్లిదండ్రులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. రహదారి భద్రత వారంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేయాలని తెలిపారు. ఆటో, లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించేందుకు వైద్య శాఖ అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలని, ఆర్టీసీ ద్వారా కూడా డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి రేపు సాయంత్రం నాటికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, జిల్లాలో రహదారి భద్రతను అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకొని పోలీసు శాఖ అన్ని విభాగాలతో సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రమాదాలకు ప్రధాన కారణాలైన అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం లోపించడం వంటి అంశాలపై ప్రత్యేక డ్రైవులు నిర్వహిస్తామని చెప్పారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, డిపిఓ సుధీర్, ఆర్ అండ్ బి ఈ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు, డి సి హెచ్ ఓ రవిబాబు, పంచాయతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాస్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

